దాశరథిశతకము

13365

శ్రీ

దాశరథీశతకము.

బ్రహ్మశ్రీ

మంగిపూడి శ్రీరామచంద్రశాస్త్రి విరచిత

టీకా తాత్పర్యసహితము

రాజమండ్రి బొమ్మా - పెల్లయ్య

అచ్చయ్య అండు సన్సు వారిచే

ప్రకటింపబడినది.

రాజమండ్రి:

[illegible] బ్రహ్మానందరావు పంతులుగారి

శ్రీ సుజనరంజని ముద్రాక్షరశాలయందు ముద్రింపబడినది.

1924.

కాపీరైటు రిజిస్టర్డు] [వెల 4 అణాలు.

పీఠిక

ఈ దాశరథిశతకమును, కంచెర్ల గోపనకవి రచించెను. ఈతడు రామభక్తులలో నగ్రగణ్యుడు భద్రాచలమున శ్రీరామచంద్రునకు, ఆలయము నిర్మించినదీతడే, జగద్విదితమయిన రామదాసుచరిత్రమును, రచియించి భక్తాగ్రేసరుడును, ఆంధ్రలోకమునకు చిరపరిచితుడును, అగు నీతనిం గూర్చి నేవేరు వ్రాయనక్కఱ లేదు.

శ్రీరస్తు.

దాశరథిశతకము.

—:o:—

ఉ. శ్రీరఘురామ చారుతులసీదళదామ శమక్షమాదిశృం
గారగుణాభిరామ త్రిజగన్నుతశౌర్యరమాలలామ దు
ర్వార కబంధరాక్షసవిరామ జగజ్జనకల్మషార్ణవో
త్తారకనామ భద్రగిరి దాశరథీ కరుణాపయోనిధీ. 1

టీ. శ్రీ=శోభాయుక్తమగు, రఘురామ = రఘుమహారాజువంశమందు పుట్టిలోకములను ఆనందింపజేయువాఁడా, చారు = సొగసైన, తులసీదళదామ = తులసిదళములదండగలవాఁడా, శమ=శాంతము, క్షమ=తాలిమి, ఆది= మొదలగు శృంగార=ఇంపైన, గుణ=గుణములచేత, అభిరామ=మనోహరమైనవాఁడా ! త్రిజగత్=మూడులోకములందును, నుత=కొనియాడదగిన, శౌర్యరమా=పరాక్రమలక్ష్మియొ, లలామ=ఆభర

ణముగాఁగలవాఁడా! దుర్వార=జయింపశక్యముగాని, కబంధ=కబంధుఁడను పేరుగల, రాక్షస=రాక్షసుని, విరామ=చంపినట్టివాఁడా! జగత్=జగమునందలి, జన=జనులను, కల్మష=పాపమనెడి, ఆర్ణవ=సముద్రమును, ఉత్తారక=దాటించునట్టి, నామా=పేరుగలవాఁడా! భద్రగిరి=భద్రాచలమునందున్న దాశరథీ! శ్రీరామచంద్రా, కరుణాపయోనిధీ=కరుణాసముద్రుఁడా!

తా. రఘువంశమునబుట్టి, అందమైన తులసిపేరును ధరించి మంచిగుణములుగలిగి లోకులు కొనియాడదగిన పరాక్రమముగలిగి కబంధునిచంపి, మనుష్యుల పాపములను పోగొట్టగలిగిన పేరునుగలిగి దయాసముద్రుఁడవైన భద్రాచల రామా.

ఉ. రామవిశాలవిక్రమ పరాజితభార్గవరామ సద్గుణ
స్తోమ పరాంగనావిముఖసువ్రతకామ వినీలనీరద
శ్యామ కకుత్స్థవంశకలశాంబుధిసోమ సురారిదోర్బలో
ద్దామవిరామ భద్రగిరి దాశరథీకరుణాపయోనిధీ.

టీ. రామ=సంతోషింపజేయువాఁడా! విశాల=గొప్పదగు, విక్రమ=పరాక్రమముచేత, పరాజిత=ఓడించబడిన, భార్గవరామ=పరశురాముఁడుగలవాఁడా! సద్గుణస్తోమ=సుగుణములు సమువాయముమా, పరాంగన=ఇతరస్త్రీలయందు; విముఖ=పెడముఖముగల, సువ్రత=మంచినియమమునందు, కామ=అభి

లోచనుగలవాఁడా, వినీల=మిక్కిలినల్లనిదగు, నీరద = మేఘముచంటి, శ్యామ=నల్లనిశరీరకాంతిగలవాఁడా, కకుత్స్థవంశ=కకుత్స్థునికులమనెడి,కలశాంబుధి=పాలసముద్రమునకు,సోమ=చంద్రునివంటివాఁడా! సురారి=రక్కసులయొక్క, దోర్బల=భుజబలముయొక్క ఉద్దామ=అధికమైన, విరామ=నశింపుగలవాఁడా! భద్రగిరి=భద్రాచలమునందున్న, దాశరధీ=దశరథునియొక్క కుమారా; శ్రీరామచంద్రా=శ్రీరామచంద్రుఁడా! కరుణాపయోనిధి=కరుణాసముద్రుఁడా!

తా. పరశురాము నోడించినవాఁడా! సుగుణములు కలవాఁడా, పరస్త్రీలను కన్నెత్తియైన చూడనివాఁడా! నీలమేఘమువంటి దేహచ్ఛాయకలవాఁడా, కకుత్స్థునికులమనెడి సముద్రమునకు చంద్రునివంటివాఁడా! దయాసముద్రుఁడవగు భద్రాచలరామా!

ఉ॥ అగణితసత్యభాష శరణాగతపోష దయాలసర్ఝురీ
విగతసమస్తదోష పృథివీసురతోష త్రిలోకపూతకృ
ద్గగనధునీమరందపదకంజవిశేష మణిప్రభాధగ
ద్ధగితవిభూష భద్రగిరిదా 3

టీ. అగణి....భాష=లెక్కింపశక్యముగాని నిజముచెప్పెడివాఁడా! శర....పోష = కాపాడుమనివచ్చినవారిని రక్షించువాఁడా! దయా....దోష, దయా=దయయనెడి; లసత్=ప్రకాశించుచున్న, ఝరీ=పారుచున్ననీటిచేత విగత=పోగొట్టబడిన,

సమస్తదోషా=సకలపాపములుగలవాఁడా! పృథ్వీసుర=బ్రాహ్మణులను; తోష = ఆనందింపజేయువాఁడా, త్రిలో.... శేష, త్రిలోక=మూడులోకములును, పూతకృత్=పవిత్రముచేయు, గగనధునీ=ఆకాశగంగయొ, మరంద=పూదేనెగల, పదకంజవిశేష=అడుగుదామరలయొక్క శోభకలవాఁడా! మణిప్రభా=మణులయొక్క కాంతులచేత, దగద్ధగిత= దగదగమెరయు, విభూష=ఆభరణములుకలవాఁడా! భద్ర....నిధీ

తా. నిజమును చెప్పెడివాఁడా! ఆశ్రయించినవారిని కాపాడువాఁడా! మూడులోకములను పావనముజేయు ఆకాశగంగపుట్టిన పాదపద్మముకలవాఁడా! బ్రాహ్మణులను ఆనందింపచేయువాఁడా! మణులచేమెరయు ఆభరణములుకలవాఁడా? దయాసముద్రుడవగు భద్రాచలరామభద్రా!

ఉ. రంగధరాతిభంగ ఖగరాజతురంగ విపత్పరంపరో
త్తుంగ తమఃపతంగ పరితోషితరంగ దయాంతరంగ స
త్సంగ ధరాత్మజాహృదయసారసభృంగ నిశాచరాబ్జమా
తంగ శుభాంగ భద్రగిరిదా 4

టీ. రంగ....భంగ=భయంకరమైన శత్రువులను వధించినవాఁడా! ఖగరాజతురంగ=గరుత్మంతుని వాహనముగాగలవాఁడా! విపత్ప....తంగ=కష్టములసముదాయమనెడి కటికచీకటులకు సూర్యునివంటివాఁడా, పరితోషితరంగ=సేవించబడిరనంగనాథుడుగలవాఁడా, దయాంతరంగ = దయతోకూడిన

మనస్సుకలవాఁడా ! సత్సంగ=సుజనుల స్నేహముగలవాఁడా !
....భృంగ=సీతాదేవియొక్క మనస్సను పద్మమునకు తుమ్మెదవంటివాఁడా, శుభాంగ=శుభకరమగు శరీరముకల వాఁడా ! భద్ర....నిధీ.

తా. శత్రువులను చంపువాఁడా ! గరుత్మంతుని వాహనముగా గలవాఁడా ! పాపములను పోగొట్టువాఁడా ! సేవింపఁబడిన రంగనాథుఁడుగలవాఁడా! సీతాదేవి మనస్సనెడిపద్మమునకు తుమ్మెదవంటివాఁడా ! శుభమైన రూపముగలవాఁడా ! దయతోఁ గూడిన భద్రాచలరామభద్రా.

ఉ. శ్రీదసనందనాది మునిసేవితపాద దిగంతకీర్తి సం
పాద సమస్తభూతపరిపాలవినోద విషాదవల్లికా
చ్ఛేద ధరాధినాథకులసింధుసుధామయపాద నృత్తగీ
తావినోద భద్రగిరిదాశరథీకరుణాపయోనిధీ. 5.

టీ. శ్రీద=సిరినిచ్చువాఁడా,సనందనాది మునిసేవితపాద= సనందుడు మొదలగు మునులచేపూజింపఁబడిన పాదములుకల వాఁడా, దిగ....పాదా=దిక్కులయొక్క అంతమువరకు కీర్తిని సంపాదించినవాఁడా, సమ....నోద=సకలజీవులను పోషించుటయందు ప్రేమకలవాఁడా ! విషా....చ్ఛేద=విచారమను లతను త్రెంపివేయువాఁడా. నృత్త....నోద = నాట్యమునందును పాటలయందును సంతోషముకలవాఁడా, భద్ర....నిధీ.

తా. సిరులనిచ్చువాఁడా! సనందనాదిమునులచేత పూజింపఁబడు పాదములుగలవాఁడా! దిగంతములవరకు కీర్తిని వ్యాపించినవాఁడా! సకలజీవులను రక్షించుటయందు ప్రీతి కలవాఁడా! రాజకులమునకు సంతోషము కలుగఁజేయువాఁడా! నాట్యమునందును పాటయందును ఆసక్తిగలవాఁడా! భద్రాచలరామా!

ఉ. ఆర్యుల కెల్ల మ్రొక్కి వినతాంగుఁడనై రఘునాథభట్టరా
 చార్యుల కంజలెత్తి కవిసత్తముల న్వినుతించి కార్యసా
 కర్యమెలర్ప నొక్కశతకంబొనఁగూర్చి రచింతు నేఁడు తా
 త్పర్యమునన్ గ్రహింపుమిది దాశరథీ కరుణాపయోనిధీ 6.

టీ. కరుణాపయోనిధీ=దయాసముద్రుఁడవగు, భద్రగిరి దాశరథీ=భద్రాచలనివాసుఁడవగు శ్రీరామా! ఆర్యులకెల్లన్=సుజనుల కందరికిని, మ్రొక్కి=నమస్కారములుచేసి, వినతాంగుఁడనై=వంచబడిన శరీరముకలవాఁడనై, రఘునాథభట్టరాచార్యులకు=రఘునాథభట్టరాచార్యులను గురువునకు, అంజలియెత్తి=దోసిలియొగ్గి, కవిసత్తములన్=కవిశ్రేష్ఠులను, వినుతించి=కొనియాడి, కార్యసాకర్యము=కార్యశుభము, ఎలర్పన్=లభించునటుల, ఒక్కశతకంబున్=ఒకవందపద్యములను, ఒనఁగూర్చి=సిద్ధపరచి, నేఁడు = ఈరోజున. రచింతున్=చేయుదును, ఇది=ఈశతకమును; ఆదరముతో=ప్రేమతో, గ్రహింపుము=అందుకొనుము.

తా. శ్రీరామా! పూజ్యులకు మ్రొక్కి ఈదినమున రచియించిన యీశతకమును ప్రేమతో నందుకొనుము.

ఉ. మసకొని రేగుబండ్లకును మౌక్తికము ల్వెలపోసినట్లు దు
ర్వ్యసనముఁజెంది కావ్యము దురాత్ములకిచ్చితి మోసమయ్యె
నా, రసనకుఁబూతవృత్తిసుకరంబుగ చేకుఱునట్లువాక్సుధా
రసములుచిల్కఁబద్యముఖరంగమునందు నటింపవయ్య సం
తసమును జెంది భద్రగిరి దాశరథీకరుణాపయోనిధీ. 7

టీ. కరుణా....రథీ మసకొని=ప్రీతిపడి, రేగుబండ్లకును, మౌక్తికముల్=ముత్తెములను వెలపోసినట్లు=వెలనిడినట్లు, దుర్వ్యసనమున్=పేరాసను, చెంది=పొంది, కావ్యము=గ్రంథమును, దురాత్ములకున్=చెడునడతగల జనులకు, ఇచ్చితిన్=ఇచ్చితిని- మోసమయ్యె = మోసముాయెను; నారసనకున్=నానాలుకకు, సుకరంబుగన్ = సులభముగా, పూతవృత్తి=పవిత్రము, చేకుఱునట్లు=లభించునటుల, సంతసమును=సంతోషమును చెంది=పొంది, వాక్సుధారసములు=పలుకుల తేనెను చిల్కన్=చిందునటులు పద్యముఖరంగమునందున్ = పద్యములు వచ్చునాముఖమందు, నటింపవయ్య = నివసింపవయ్యా.

తా. శ్రీరామచంద్రా! రేగుబండ్లకై ముత్తెములును వెలబోసినటుల శ్రేష్టమగు గ్రంథమును దుర్మార్గులకిచ్చుట

వలన అపవిత్రమైన నానాలుకయందు దయచేత నీవునివ
సింపుమా.

ఉ. శ్రీరమణీయహార యతసీకుసుమాభశరీర భక్తమం
దార వికారదూర పరతత్త్వవిహార త్రిలోకచేతనో
ద్ధార దురంతపాతకవితానవిదూర ఖరాదిదైత్యకాం
తారకుఠార భద్రగిరి దా.... .... 8.

టీ. శ్రీర....హార=శోభగలహారములుగలవాఁడా, అత....
రీర=అగిసెపూవువంటి నల్లనైన దేహకాంతికలవాఁడా, భక్తమం
దార=నిన్నునమ్మినవారికోరికలు నెరవేర్చువాఁడా, వికారదూర=
చావుపుట్టుకలు లేనివాఁడా, పర....హార=పరతత్త్వమున విహ
రించువాఁడా, త్రిలో....ద్ధార=మూడులోకములనున్నప్రాణు
లను పోషించువాఁడా! దురం....దూర=అంతములేనిపాప
ములను బాపువాఁడా! ఖరా....ఠార=ఖరుఁడు మొదలగు
రాక్షసులనెడి అడవులకు గొడ్డలివంటివాఁడా! భద్ర.... నిధీ.

తా. ప్రకాశించుచున్న హారములుకలవాఁడా! అగిశ
పూవువంటి నల్లని దేహముగలవాఁడా! భక్తులకోరికలీడేర్చు
వాఁడా! పరతత్త్వమున దిరుగువాఁడా! సకలప్రాణులను రక్షిం
చువాఁడా! పాపములను బాపువాఁడా! రాక్షసులనుగొట్టిన
వాఁడా! భద్రాచలరామా!

ఉ. దురితలతాలవిత్ర ఖరదూషణకాననవీతిహోత్ర భూ
భరణకళావిచిత్ర భవబంధ విమోచనసూత్ర చారు వి

స్ఫురదరవింద నేత్ర ఘనపుణ్యచరిత్ర వినీలభూరికం
ధరసమగాత్ర, భద్రగిరిదా 9

టీ. దురి....విత్ర=పాపములను లతకుగ్గాడవలివంటివాఁడా! ఖర .... హోత్ర = ఖరదూషణులనెడి అడవికి దావాగ్నివంటి వాఁడా! భూభ....చిత్ర = భూమినేలురహస్యమును తెలిసిన వాఁడా! భవ....సూత్ర = సంసారమనుకట్టునుండి తప్పించు సాధనమైనవాఁడా! చారు....నేత్ర=బాగుగా వికసించినపద్మ పత్రములవంటి కన్నులుకలవాఁడా! ఘనపుణ్యచరిత్ర=పుణ్యము నిచ్చునటువంటి కథగలవాఁడా! వినీ....గాత్ర=మిక్కిలి నల్లనైనగొప్పదైన మేఘముతో సరియైన దేహముగలవాఁడా! భద్ర....నిధీ.

తా. పాపములను లతకుకొడవలివంటివాఁడా! ఖరదూషణులను మంటఁగలిపినవాఁడా? భూమినిపాలించు నేర్పరితనము గలవాఁడా! సంసారబంధమునుండి తప్పించెడివాఁడా! పద్మములవంటినేత్రములు కలవాఁడా! నల్లనై పెద్దదియైన మేఘమునకు సరియైన దేహముకలవాఁడా! దయగల భద్రాచలరామా!

ఉ. కనకవిశాలచేల భవకాననశాతకుఠారధార స
జ్జనపరిపాలశీల దివిజస్తుతసద్గుణకాండకాండసం
జనితపరాక్రమక్రమవిశారద శారదకందకుందచం
దన ఘనసారసారయశ దా 10

టీ. కనక....చేల=బంగారుమయమైన నెరవులుగల వస్త్రము

ను కలవాఁడా! భవ....ధార=సంసారమనెడి అడవి కివాఁడిగల గొడ్డలి మొనవంటివాఁడా! సజ్జన....శీల = సజ్జనులను రక్షించు నియమముకలవాఁడా! దివి....కాండ=దేవతలచే గొనియాడ బడు మంచిగుణములసముదాయముకలవాఁడా! కాండ.... రద=బాణములవలన గలిగిన పరాక్రమము యొక్క పరిపాటి యందు గడతేరినవాఁడా! శారద....యశ=శరత్కాల మేఘముల వలెను, కుంద=మల్లె మొగ్గలయొక్కయు, చందన=మంచిగంధము యొక్కయు ఘనసార=కర్పూరముయొక్కయు, సార=నిగ్గువంటి యశ=కీర్తి గల, భద్ర....నిధీ

తా. బంగారుబట్టకలవాఁడా! సంసారమునందలి కష్టములను బాపువాఁడా! సుజనులను రక్షించువాఁడా! దేవతలచే కొనియాడఁబడువాఁడా! బాణములయొక్క పరాక్రమమున ఆరితేరినవాఁడా! మిక్కిలి తెల్లనిదగు కీర్తిగల భద్రాచలరామా!

ఉ. శ్రీరఘువంశతోయధికి శీతమయూఖుఁడవైన నీపవి
త్రోరుపదాబ్జము ల్వికసితోత్పలచంపక వృత్తమాధురీ
పూరితవాక్ప్రసూనములఁ బూజలొనర్చెదఁ జిత్తగింపుమీ
తారకనామ భద్రగిరిదా 11

టీ. తారకనామ = సంసారమునుండి దాటింపఁగలుగు పేరు గలవాఁడా! కరుణాపయోనిధీ = దయాసముద్రుఁడా భద్రగిరి దాశరథీ=భద్రాచలరామ, శ్రీర....ధికిన్=శుభకర

మగు రఘువంశమను సముద్రమునకు, శీతమయూఖుఁడవు=చంద్రుఁడవు, ఐన, నీపవి....ముల్=నీపవిత్రమైన గొప్పవగు పాదపద్మములను, వికా....ములన్=ప్రకాశించుచున్న ఉత్పలములు, చంపకములు, అనువృత్తములయొక్క తీయదనము చేతనిండినమాట లనుపుష్పములచేత, పూజ లొనర్చెదన్=పూజలనుచేసెదను, చిత్తగింపుమీ=అందుకొనుమా.

తా. ఓ భద్రాచలరామా ! చంపకాదివృత్తములను పుష్పములచేత నిన్ను పూజించెదను. నాపూజను నీవు ప్రీతితో నందుకొనుము.

ఉ. గురుతరమైన కావ్యరసగుంభన కబ్బురమంది ముష్కరుల్
సరసులమాడ్కి సంతసిలఁ జాలుదురోటు శశాంకచంద్రికాం
కురముల కిందుకాంతమణికోటి స్రవించినభంగి వింధ్యభూ
ధరమున జాఱునే శిలలు దా 12

టీ. కరుణాపయోనిధీ! దాశరథీ! ముష్కరుల్=మూఢులు, సరసులమాడ్కి=రసికులవలె, గురుతరమైన=మిక్కిలి గొప్పదియగు, కావ్యరసగుంభనకు=గ్రంథములయందలి రసముల ఏర్పాటునకు, అబ్బురమంది=ఆశ్చర్యమునొంది, సంతసిలఁజాలుదురోటు=సంతోషించుటకు సరియగువారగుదురా? (కారు) శశాంకచంద్రికాంకురములకున్=చంద్రునిలేతకిరణములకు, ఇందు....భంగి=చంద్రకాంతపురాళ్ళుసేరైనటుల, వింధ్య

భూధరమునన్=వింధ్యపర్వతమునగల, శిలలు=రాళ్ళు, జాఱున్=నీరగునా (కాదు)

తా. రామా! కావ్యమునందలి రసమును సరసులు గ్రహింపగలవారుకాని మూఢులు గ్రహింపగలరా! చంద్రకాంతికి చంద్రకాంతపురాళ్ళునీరగునుకాని, వింధ్యపర్వతపు బండరాళ్ళు స్రవించునా?

ఉ. తరణికులేశ నానుడులః దప్పులుగల్గిన నీదునామస
ద్విరచిత మైన కావ్యము పవిత్రముగాదె వియన్నదీజలం
బరుగుచు వంకయైన మలినాకృతిఁబాఱినఁదన్మహత్త్వముం
దరమెగణింప నెవ్వరికి దా 13

టీ. తరణికులేశ=సూర్యవంశమునకు ప్రభువగు కరుణాపయోనిధీ భద్రగిరి దాశరథీ! నానుడులన్=నామాటలయందు, తప్పులు=దోసములు, కల్గినన్=కలిగినను, నీదు.... తము=నీపేరునరచియింపబడినది ఐన కావ్యము=అయిన గ్రంథము, పవిత్రముగాదె = పవిత్రముగదా! వియన్నదీజలంబు=మిన్నేటినీరు, అరుగుచున్=పారుచు, వంక=వంకర, ఐనన్=అయినను, మలినాకృతిన్=మలినముగలరూపముతో, పారినన్=పారినను, తన్మహత్త్వమును=దాని అధికతను, గణింపన్=లెక్కపెట్టుటకు, ఎవ్వరికిన్=ఎవ్వరికైనను, తరమె=శక్యమగునా (కాదు)

తా. రామా! నే నిపుడు చెప్పుచుండు కావ్యమున తప్పులున్నను, నీపేరిటనున్నది గావున పవిత్రమైనదే, ఆకాశ గంగవంకరగా పారినను బురదతో నున్నను దానిమహిమను వర్ణింప నెవరికైన తరమగునా!

ఉ. అజునకుఁ దండ్రివయ్యు సనకాదులకుం బరతత్త్వమయ్యు స
ద్ద్విజమునికోటికెల్లఁ గులదేవత వయ్యు దినేశవంశభూ
భుజులకు మేటివయ్యుఁ బరిపూర్ణుఁడవై వెలుఁగొందుపక్షిరా
డ్ధ్వజ నినుఁ బ్రస్తుతించెదను దా.... 14

టీ. కరుణాపయోనిధీ దాశరథీ! అజునకున్=బ్రహ్మదేవునకు, తండ్రివయ్యు=తండ్రివయ్యు, సనకాదులకున్=సనకసనందనాదిమునులకు, పరతత్త్వమయ్యు=శ్రేష్ఠపదార్థమయ్యును సద్ద్విజమునికోటికెల్లన్=శ్రేష్ఠులగు బ్రహ్మర్షుల సముదాయమున కంతటికి, కులదేవతవయ్యు=ఇంటనున్న దేవుడవయ్యును, దినేశవంశభూభుజులకు మేటివయ్యున్=సూర్యవంశపురాజులకు, అధికుఁడవయ్యును, పరిపూర్ణుఁడవు=అంతటను నిండియున్నవాఁడవు, ఐ, వెలుఁగొందు=ప్రకాశించు పక్షిరాడ్ధ్వజ=గరుడధ్వజముగలవాఁడా! నిన్ను ప్రస్తుతించెను=ప్రార్థించెదను.

తా. బ్రహ్మకు తండ్రివయ్యును, సర్వమునిసేవితుఁడవయ్యును, బ్రహ్మఋషులకు యిలవేల్పువయ్యును సూర్యవంశపురాజులకు అధికుఁడవయ్యును, గరుడధ్వజముగలిగి అంతటను నిండియున్న నిన్ను ప్రార్థించెదను.

ఉ. పండితరక్షకుం డఖిలపాపవిమోచనుఁ డబ్జసంభవా
ఖండలపూజితుండు దశకంఠవిలుంఠనచండకాండనో
దండకలాప్రవీణుఁడను తావకకీర్తి వధూటికిత్తుఁ బూ
దండలుగాఁగ నాకవిత దా 15

టీ. దాశరధీకరుణాపయోనిధీ, పండితరక్షకుండు=పండితులను రక్షించువాఁడు, అఖిలపాపవిమోచనుడు=సర్వపాపములను బాపువాఁడు, అబ్జ....తుండు = బ్రహ్మేంద్రాదులచేత పూజింపబడువాఁడు, దశ....వీణుడు = రావణునిపదిశిరములను తెగగొట్టిన వాడిబాణములు గలవిలువిద్యయందు నేర్పరితనముగలవాఁడు, అను....టికిన్=అనునట్టిమీకీర్తికాంతకు, నాకవిత=నాకవిత్వమును, పూదండలుగాఁగన్=పూవులమాలయగునట్లు, ఇత్తున్=ఇచ్చెదను.

తా. భద్రాచలరామా! పండితులనేలువాఁడు, పాపములబాపువాఁడు, బ్రహ్మాదులచే పూజింపబడువాఁడు, రావణుని తలలు గూల్చినవాఁడు అను నీకీర్తికి నాకవిత్వమును పూలదండగా నిత్తును.

ఉ. ముప్పునఁ గాలకింకరులు ముంగిట వచ్చినవేళ రోగముల్
గొప్పరమైనచోఁ గఫము కుత్తుక నిండినవేళ బాంధవుల్
గప్పినవేళ మీస్మరణ గల్గునొ గల్గదొ నాఁటి కిప్పుడే
తప్పక చేతు మీభజన దా 16

టీ. కరుణాపయోనిధీదాశరథీ ! ముప్పునన్=ముసలితనమునందు, కాలకింకరులు = యమభటులు, ముంగిటన్=ఇంటిముందునకు వచ్చిన, వేళన్ = సమయంబున, రోగముల్ గొప్పరమైన చోన్=వ్యాధులు అధికమైనప్పుడు, కఫము, కుత్తుకనిండిన వేళన్=గొంతుకనిండిన సమయమునందు, బాంధవుల్ గప్పిన వేళన్= చుట్టములు చుట్టును, చుట్టియుండిన సమయమునందు, మీస్మరణ=మీతలపు, కల్గునో, కల్గదో=జ్ఞప్తికి వచ్చునో రాదో, నాటికిన్=ఆరోజునకు (మాయగా) ఇప్పుడే=ఈసమయమందే, తప్పక=తప్పకుండ, మీభజన=మీసేవ, చేతున్=చేయుదును.

తా. రామా ! ముసలితనమున యమభటులు ఇంటికివచ్చినప్పుడు, కఫము కుత్తుకనిండినప్పుడు, చుట్టములు చుట్టుకొనినపుడు నీతలపుకలుగునో కలుగదో కనుక నాఁటివంతు ఇప్పుడే నిన్ను సేవించెదను.

చ. "పరమదయానిధే పతితపావననామ హరే" యటంచును
స్థిరమతులై సదా భజనసేయుమహాత్ముల పాదధూళి నా
శిరమునఁ దాల్తుమీరటకుఁ జేరకుఁడంచు యముండుకింకరో
త్కరముల కానఁబెట్టు నటఁ దా 17

టీ. కరుణాపయోనిధీ దాశరథీ ! పరమదయానిధే=గొప్పదయకు నివాసమగువాఁడా ! పతితపావననామ = పాపముల

ను బాపునామముకలవాఁడా! హరే=ఓశ్రీహరీ, అటంచు= అనుచు, సుస్థిరమతులై=నిలుకడగలమనస్సుకలవారై, సదా= ఎల్లప్పుడును, భజన....ధూళి=భజనచేయు పుణ్యాత్ములపాద ములయందలి ధూళిని, నాశిరమున దాల్తున్=నాతలయందు ధరించెదను. మీరటకున్=మీరచ్చటకు, చేరకుఁడు=వెళ్ళకుఁడు అంచున్=అనుచు, యముండు=యమధర్మరాజు, కింకరోత్కరములకున్=భటులసమూహమునకు, ఆనబెట్టునఁట=ఆజ్ఞాపించునని యందురు.

తా. రామా! హరిభజన సేయువారిపాదధూళి నాశిరమున ధరించెదనుగాన మీరచ్చటకు పోవలదని తనభటులకు యమధర్మరాజు ఆజ్ఞాపించునట.

ఉ. దారుణపాతకాబ్ధికి సదాబడబాగ్ని భవాకులార్తి వి
స్తార దవానలార్చికి సుధారసవృష్టి దురంత దుర్మతా
చార భయంకరాటవికిఁ జండకఠోరకుఠారధార నీ
తారకనామ మెన్నఁగొనఁ దా 18

టీ. కరుణాపయోనిధీ దాశరథీ! ఎన్నఁగొనన్=ఆలోచించుకొనగా, నీతారకనామము = సంసారమును తరింపజేయు నీపేరు, దారుణపాతకాబ్ధికిన్ = భయంకరమైన పాపములను సముద్రమునకు, సదా=ఎల్లప్పుడును, బడబాగ్ని=బడబానలము భవా....ర్చికిన్=సంసారముచే బాధింపబడినకష్టమును గొప్ప

కానవాగ్నికి, సుధారవృష్టి = అమృతవర్షము, దుర....వికిన్ =
అంతములేని దురాచారముల నెడి యడవికి, చండ....ధార=
వాడిగలగొడ్డలి మొనవంటిది.

తా. రామా! నీపేరు పాపములకు అగ్నివంటిది, స
సారకష్టములను కానవాగ్నికి అమృతవర్షము; దురాచారము
ల నెడియడవికి గొడ్డలిమొనవంటిది.

చ. హరునకు నవ్విభీషణునకద్రిజకుం దిరుమంత్రరాజమై
కరికినహల్యకున్ ద్రుపదకన్యకునార్తి హరించుచుట్టమై
పరఁగినయట్టి నీపతితపావననామము జిహ్వపై నిరం
తరము నటింపఁజేయుమిఁక దా 19

టీ. కరుణాపయోనిధీ, దాశరధీ! హరునకున్=ఈశ్వరు
నకును, అవ్విభీషణునకున్=ఆవిభీషణునకును, అద్రిజనకున్=
పార్వతీదేవికిని, తిరుమంత్రరాజమై=పవిత్రమగుమంత్రశ్రేష్టమై
కరికిన్=గజేంద్రునకును, అహల్యకున్=అహల్యకును, ద్రుపద
కన్యకున్=ద్రౌపదిదేవికిని, ఆర్తిన్=కష్టమును, హరించు=
పోగొట్టు, చుట్టము=బంధువు, ఐ, పరగినయట్టి=అయిప్రకాశిం
చినట్టి, నీనామము=నీపేరు, జిహ్వపైన్=నాలుకపైని, నిరంత
రము=ఎల్లకాలమును, ఇకన్=ఇదిమొదలు నటింపజేయుమా=
నివసింపచేయుమా.

తా. రామా! విభీషణాదులకు పవిత్రమగుమంత్రమై

గజేంద్రాదులకు ఆపదలను బాపుచుట్టమైయొప్పు నీనామమును, ఎల్లప్పుడును నానాలుకపైన ఉండునట్లుచేయుము.

ఉ. శ్రీరమసీతగాఁగ నిజసేవకబృందము వీరవైష్ణవా
చారజనంబుగాఁగ విరజానదిగౌతమిగా వికుంఠము
న్నారయభద్రశైలశిఖరాగ్రముగాఁగ వసించిచేతనో
ద్ధారకుఁడైన విష్ణుఁడవు దా 20

టీ. కరుణాపయోనిధీ, దాశరథీ, నీవు, శ్రీరమా=శ్రీలక్ష్మీదేవి, సీతకాఁగన్=సీతాదేవిగాఁగ. నిజసేవకబృందము=నీపరిచారులసముదాయము; వీర....గాఁగన్=గొప్పదగు వైష్ణవాచారముగలమనుష్యులై యుండఁగా, విరజానది=విరజయనునది గౌతమిగాన్=గోదావరి కాఁగా, ఆరయన్=ఆలోచించఁగా, వికుంఠము=వైకుంఠము, భద్ర....గాఁగ = భద్రాచలశిఖరము కాఁగ, వచించి=ఉండి, చేతనోద్ధారకుఁడైన=జీవులనుకాపాడెడివాఁడవైన, విష్ణుఁడవు=విష్ణుమూర్తివి.

తా. రామా! ఆదిలక్ష్మి సీతగాను, నీసేవకులు వైష్ణవులుగను, విరజానది గోదావరిగను, వైకుంఠము భద్రాచలముగను చేసికొనియుందున్న నీవిష్ణుఁడవుకాని వేరుకావు.

ఉ. కంటి నదీతటంబుఁ బొడగంటిని భద్రనగాధివాసముం
గంటి నిలాతనూజ నురుకార్ముకమార్గణశంఖచక్రముల్
గంటిని మిమ్ము లక్ష్మణునిఁ గంటిఁ గృతార్థుఁడ నైతి నోజగ
త్కంటకదైత్యనిర్దళన దా 21

టీ. జగత్కంటక=లోకాపకారులగు, దైత్య=రాక్షసులను, నిర్దళన=చీల్చిన కరుణాపయోనిధీ! దాశరథీ! నదీతటంబునన్=గోదావరీనదీతీరమును కంటిన్=చూచితిని; భద్ర.... గంటిః=భద్రాచలమునుచూచితిని, ఇలాతనూజను=సీతాదేవిని, గంటిః=చూచితిని, కార్ము....గంటిని=గొప్పవింటిని, బాణములను, శంఖచక్రములజూచితిని. కృతార్థుడనైతిని=కోరినకోరిక తేరినవాడనైతిని.

తా. ఓరామా! గోదావరితీరమును, భద్రాచలశిఖరమును, సీతాదేవిని, ధనస్సును, బాణములను శంఖచక్రములను, చూచితిని, ధన్యుడనైతిని.

చ. హాలికునకున్ హలాగ్రమున నర్థము సేకుఱుభంగి దప్పిచే
నలమటఁ జెందువానికి సురాపగలో జల మబ్బినట్లు దు
ర్మలినమనోవికారి నగుమర్త్యుని న న్నొడఁగూర్చి నీపయిం
దలఁపు ఘటింపఁ జేసితివి దా   22

టీ. కరుణాపయోనిధి, దాశరథీ! హాలికునకుః=దున్నుకొని జీవించువానికి, హలాగ్రమునన్=నాగటికొనటికొనవలన, అర్థముచేకురుభంగి=ధనములభించునటుల, దప్పిచేన్=దాహముచేత, అలమటజెందువానికి=శ్రమనొందినవానికి సురాపగలోజలము=గంగానదిలోనినీరు అబ్బినటుల, దుర్మ... కారిః=మిక్కిలిపాపముగల మనస్సుకలవాడను అగు మర్త్య

నిన్=మనుష్యుఁడైన, నన్ను, ఒడఁగూర్చి=బాగుజేసి, నాపయిన్=నామీఁద, తలంపు=తలఁపు, ఘటింపఁజేసితివి=కలుగజేసితివి.

తా. రామా! దున్నుకొని జీవించువానికి నాగేటికొనను, ధనము దొరికినటుల, దప్పిచే బాధింపబడువానికి గంగానదీజలము దొరకినటుల, పాపాత్ముఁడనగు నాకునీపై బుద్ధి కలుగజేసితివి.

ఉ. కొంజక తర్కవాద మనుగుద్దలిచేఁ బరతత్త్వభూస్థలిన్
రంజిలఁ ద్రివ్వి కన్గొనని రామనిధానము నేఁడు భక్తిసి
ద్ధాంజనమందు హస్తగతమయ్యె భళీయనఁగా మదీయహృ
త్కంజమునన్ వసింపు మిఁక దా 23

టీ. కరుణాపయోనిధీ, దాశరథీ! కొంజక=సంశయింపక, తర్కవాదము=పదార్థతత్త్వవిచారము, అనుగుద్దలిచేన్=అనెడిగుద్దలిచేత, పరతత్త్వభూస్థలిన్ = పరతత్త్వమనుభూమిని, రంజిలన్=సంతోషముగా, త్రివ్వి=త్రివ్వియైనను, కన్గొనని రామనిధానము=చూడజాలనిరాముఁడను నిక్షేపమును, నేఁడు=ఈదినమందున, భక్తిసిద్ధాంజనమందున్=భక్తిచేత రాబడిన కాటుకవలన, హస్తగతము అయ్యెన్=చేతికిచిక్కెను, భళీయనగాన్=మేలుఅనునట్లు ఇకమదిన్=ఇటుపైన, మదీయ=నాయొక్క, హృత్కంజమునన్=హృదయపద్మమునందు; వసింపుము=నివసింపుము.

తా. రామా! పరతత్త్వమను గుద్దలిచేత త్రవ్వినను లభించనిరాముడను నిధానము భక్తియను నంజనమువలన నేడునాకు లభించెను. ఇఁక నామనస్సును విడువకుము.

ఉ. రాముఁడు ఘోరపాతకవిరాముఁడు సద్గుణకల్పవల్లికా
రాముఁడు షడ్వికారజయరాముఁడు సాధుజనావనవ్రతో
ద్దాముఁడు రాముఁడేపరమదైవముమాకనిమీయడుంగుఁగెం
దామరలే భజించెదను దా 24

టీ. కరుణాపయోనిధీ, దాశరథీ! రాముఁడు=రంజింప చేయువాఁడు ఘోర....ముడు=భయంకరమైన పాపములను పోగొట్టువాడు, సద్గుణ....యుడు=సుగుణములను కల్పవృక్షపు తీగెలకు తోటవంటివాడు షడ్వి....ముడు=ఆరువికారములను జయించినవాడు. సాధు....ముడు=సాధుజనులను కాపాడెడి నియమముగలవాఁడు, మాకు, రాముఁడే, పరమదైవము=మాకు శ్రీరాముఁడే గొప్పదేవుడని మీయడుంగలఁ గెందామరలే=మీపాదకమలములే, భజించెదను=సేవించెదను.

తా. రామా! రాముఁడు, పాపములను బాపువాఁడు, సుగుణములు గలవాఁడు, వికారములను జయించినవాఁడు, సుజనులను కాపాడెడివాఁడు, మాదైవమని పాదములు సేవించెదను.

ఉ. చక్కెరమాని వేముఁ దినఁజాలినకైవడి మానవాధముల్
పెక్కురుబక్కదైవముల వేమఱుఁ గొల్చెద రట్లు కాదయా

మ్రొక్కిననీకె మ్రొక్కవలె మోక్షమొసంగిననీవ యీవలెం,
దక్కిన మాట లేమిటికి దా 25

టీ. కరుణాపయోనిధీ దాశరథీ ! చక్కెరమాని=పంచదారను విడిచి, వేమున్=వేపచేదును, తినజాలినకైవడిన్=తినజాలినట్లు, పెక్కురు=అనేకులు, మానవాధములు=నీచజనులు, బక్కదైవములన్=సామర్థ్యములేనిదైవములను, వేమరు=మాటిమాటికి, కొల్చెదరు=సేవించెదరు, అట్లుకాదు. అయ్యా మ్రొక్కినన్=దండమిడినయెడల, నీకెమ్రొక్కవలెన్=నీకునమస్కరింపవలెను, మోక్షము=మోక్షమును, ఒసంగినన్=ఇచ్చినను, నీవ=నీవె, ఈవలెన్=ఇయ్యవలెను, తక్కినమాటలు=మిగిలినమాటలు, ఏమిటికిన్=ఎందులకు (లాభము లేదు.)

తా. చక్కెరనుమాని వేమును తినునట్లు మూర్ఖులు మోక్షము నిచ్చు నిన్నుమాని సామర్థ్యము లేని చిల్లరదేవతలను సేవింతురు.

ఉ. రా కలుషంబులెల్ల బయలంబడఁద్రోచిన మా కవాటమై
దీకొని ప్రోచు నిక్కమని ధీయుతులెన్నఁ దదీయవర్ణముల్
గైకొని భక్తిచే నుడువఁ గానరు గాక విపత్పరంపరల్
దాకొనునే జగజ్జనుల దా 26

టీ. కరుణాపయోనిధీ ! దాశరథీ ! రా=నీనామము నందలి 'రా', అను నక్షరములు, కలుషంబులెల్ల=పాపములన్ని

టిని, బయలన్ = బయటను, పడద్రోచినన్ = పడునట్లుత్రోయగా, మా = మా, అను అక్షరము, కవాటమై = తలుపై, దీకొని = ఎదురువచ్చి, ప్రోచున్ = రక్షించును; నిక్కమని = నిజమని, ధీయుతులు = బుద్ధిమంతులు విన్నన్ = వించగా, తదీయవర్ణముల్ = ఆ రెండు అక్షరములును (రామ) కైకొని = పుచ్చుకొని, భక్తిచేన్ = ప్రేమచేత, నుడువన్ = మాట్లాడుటకు, కానరు కాక = ఎఱుగరు కాక తెలిసికొనిన యెడల, జగజ్జనుల = లోకమునందలి మనుష్యులను, విపత్పరంపరన్ = కష్టసముదాయములు, దాకొనునే = వచ్చునా! రావు.

తా. రామా! నీనామాక్షరముల ప్రభావము నెఱుగరుగాని తెలిసి పఠించిన యెడల లోకులను పాపము చేరనీయునా? చేరదు.

ఉ. రామ హరే కకుత్స్థకులరామ హరే రఘురామ రామ శ్రీ
రామ హరే యటంచు మది రంజిల భేకగళంబులీల నీ
నామము సంస్మరించినజనంబు భవంబెడఁ బాసి తత్పరం
ధామనివాసు లౌదు రఁట దా 27

టీ. కరుణాపయోనిధీ! దాశరథీ! "రామ! హరే! కకుత్స్థకులరామ రఘురామ, శ్రీరామా!" అంచు = అనుచు, మది = మనస్సు, రంజిలన్ = సంతసించునటుల, భేక....లీలన్ = కప్పకుతుకవలె, నీనామము = నీపేరు, స్మరించినజనంబు = స్మరించిన

జనులు, భవంబు=సంసారమును, ఎడబాసి=విడచి, తత్పరంధాముని=ఆవైకుంఠునివాసస్థలమున కాపురముందురట.

తా. రామా! నీనామస్మరణ చేయువారు పాపములు లేనివారై నీనివాసమగు వైకుంఠమున కాపురముందురు.

ఉ. చక్కెరలప్పుకున్ మిగుల జవ్వనికెంజిగురాకుమోవికిం
జొక్కపుజుంటితేనియకుఁ జొక్కుచుం గనలేరు గాక నేఁ
డక్కట రామనామమధురామృత మానుటకంటె సౌఖ్య
మా తక్కినమాధురీమహిమ దా 28

టీ. కరుణాపయోనిధీ! దాశరథీ! చక్కెరలప్పుకున్=పంచదారగడ్డకును, మిగులన్=మిక్కిలి, జవ్వ....కిన్=యౌవ్వనస్త్రీలయొక్క యఱ్ఱనిపెదవులకును, చొక్క....యకున్=స్వచ్ఛమైనతేనెకును, చొక్కుచున్=సంతసించుచు, కనలేరు గాక=తెలిసికొనజాలరుకాని, అక్కటా=అయ్యో నేఁడు=ఈ రోజున, రామ....తము=రామనామము అను అమృతమును, ఆనుటకంటె=త్రాగుటకంటె, తక్కినమాధురీమహిమ=మిగిలిన మాధుర్యము సౌఖ్యమా! (కాదు)

తా. మనుజులు పంచదారగడ్డలకును, స్త్రీలపెదవులకును, జుంటితేనియకును. ఆసింతురు గాని నీనామామృతముకంటె నవి తీయనివికావు.

ఉ. అండజవాహ నిన్ను హృదయంబున నమ్మినవారిపాపముల్
కొండలవంటివైన నెసఁగూలి నశింపక యున్నె సంతతా

ఖండలవైభవోన్నతులు గల్గకమానునె మోక్షలక్ష్మి కై
దండమొసంగకున్నె తుద దా 29

టీ. కరుణాపయోనిధీ! దాశరధీ! అంసజవాహా=గరుడవాహనుడా, నిన్నుఁ=నిన్ను, హృదయంబున=మనస్సునందు, నమ్మినవారిపాపములు=నమ్మినటువంటి జనులపాపములు, కొండలవంటివైనన్=కొండంత పెద్దవైనను, వెసఁగూలి=శీఘ్రముగ గ్రుంగి, నశింపకయున్నె=చెడకయుండునా! సంత....తులు=ఎడతెగని దేవేంద్రభోగములు, గల్గకమానునె=లభింపకమానునే, మోక్షలక్ష్మి = మోక్షకాంత, కైదండ=చేయూత, ఒసంగకున్నె=ఈయకుండునా! తప్పక ఇచ్చును.

తా. రామా! నిన్ను సేవించినవారిపాపము లెట్టివైనను నశించి ఇంద్రభోగము లభించును. మోక్షలక్ష్మి వాని నాదరించును.

ఉ. చిక్కనిపాలపై మిసిమిఁ జెందినమీఁగడ పంచదారతో
మెక్కినభంగి నీవిమలమేచకరూపసుధారసంబు నా
మక్కువపళ్ళెరంబున సమాహితదాస్యమనేటిదోయిటన్
దక్కె నటంచు జుర్రెదను దా 30

టీ. కరుణాపయోనిధీ! దాశరధీ! చిక్కనిపాలపైన్=చిక్కనిపాలమీద, మిసిమిచెందినమీఁగడ = వెన్ననుపొందిన మీఁగడను, పంచదారతోన్=చక్కెరతో (తొరపి) మెక్కినభంగి=తినినటుల, నీవి....సంబు = నీమిగులనల్లనిరూపము నెడి

అమృతమును,నామ....బునన్=నా ప్రేమయనుపళ్ళెరమునందు, సమాహితదాస్యమ నేటిదోయిటన్= చక్కనిపరిచారము అనే దోసిలియందు, దక్కెన్ = లభించెను? అటంచున్=అనుచు, జుఱ్ఱెదను.

తా. రామా! వెన్నతోఁగూడిన పాలమీఁగడను పంచదారతోఁగలిపి తినునట్టుల నీనామామృతమును పరిచారమను దోసిలితో మనసార త్రాగెదను.

చ. సిరులిడ సీత పీడ లెగఁజిమ్ముటకున్ హనుమంతుఁ డార్తిసో
దరుఁడుసుమిత్రసూతిదురితంబులుమానుప రామనామముం
గరుణ దలిర్ప మానవులఁ గావఁగఁ బన్నినవజ్రపంజరో
త్కరము గదా భవన్మహిమ దా 31

టీ. కరుణాపయోనిధీ! దాశరథీ! సిరులు=కలుములు, ఇడన్=ఇచ్చుటకును, సీత=సీతాదేవియు, పీడలు, ఎగఁజిమ్ముటకున్=పోఁగొట్టుటకు, హనుమంతుడు=ఆంజనేయుఁడు, ఆర్తిసోదరుఁడు=బాధలనుపోఁగొట్టుటకు తమ్ముఁడైన, సుమిత్రసూతి=లక్ష్మణుఁడును, దురితంబులు=పాపములు, మానుపన్=పోఁగొట్టుటకు, రామనామమున్=నీపేరును, కరుణదలిర్పన్=కరుణఒప్పులాగున, మానవులన్=మనుష్యులను, కావఁగ=రక్షించుటకు,పన్నిన=ఏర్పాటుచేసిన, వజ్రపంజరోత్కరముగదా = వజ్రపంజరసముదాయముగదా!

తా. సిరులను ఇచ్చుటకు నీభార్య సీతాదేవియు, పీడలను మాన్పుటకు నీసేవకుఁడు ఆంజనేయుఁడును, బాధలను మాన్పుటకు నీతమ్ముఁడు లక్ష్మణుఁడును, పాపములను బాపుటకు నీపేరును, జనులను రక్షించుటకు నీనామమువజ్రపంజరమునుగాని యితరము గాదు.

చ. హలకులిశాంకుశధ్వజశరాసనశంఖరథాంగకల్పకో
జ్జ్వలజలజాతరేఖలను సాంకములై కనుపట్టుచున్నయీ
కలితపదాంబుజద్వయము గౌతమపత్నికొసంగినట్లు నా
తలపునఁ జేర్చి కావఁగదె దా 32

టీ. హల....లను=నాగలి, అంకుశము,జండా, ధనుస్సు, శంఖము, చక్రము, కల్పవృక్షము, కాంతిగల తామర వీనియొక్క రేఖలచేత, సాంకములు=గురుతులుగలవి, ఐ, కనుపట్టుచున్న=అగపడుచున్న, ఈ....యము = ఈసొగసైన పాదపద్మములరెంటిని, గౌతమపత్నికిన్=అహల్యకు, ఒసంగినట్లు=ఇచ్చినటుల; నా....గదె = నా మనస్సునందుంచి రక్షింపరాదా!

తా. నాగలి మొదలగు మంగళప్రదమగు గురుతులుగల పాదములరెంటిని అహల్యకు ఇచ్చినటుల నామనస్సునందుంచి రక్షింపుము.

చ. జలనిధిలోన దూఁటి కులశైలము మీఁటి ధరిత్రిఁగొమ్మునం
దలవడ మాటి రక్కసునియంగముగీటి బలీంద్రునిన్ రసా

తలమున మాటి పార్థివకదంబముఁగూల్చిన మేటి రామ నా
తలఁపున నాటి రాఁగదవె దా 33

టీ. జలనిధిమాఁటి=సముద్రమునదూఱి, కులశైలము మీఁటి=కులపర్వతమును ఎగురగొట్టి, ధరి....మాటి=భూమిని కొమ్మునమీఁద నేర్పరితనముగానుంచి, రక్కసునియంగముగీటి= రాక్షసుని శరీరముచీల్చి, (హిరణ్యకశ్యపుని) బలీ...మాటి=బలి చక్రవర్తిని పాతాళలోకమునకు అదిమి, పార్థి....మేటి=రాజులసమూహమునుగొట్టిన నేర్పరివగు రామా నాతలఁపున=నా మనస్సునందు, నాటి=అంటి, రాఁగదవే=రావేమి.

తా. అవతారస్వరూపుఁడగు ఓరామా, నామనస్సునం దెప్పుడును దగిలి యుండుము.

ఉ. భండనభీముఁ డార్తజనబాంధవుఁ డుజ్జ్వలబాణతూణకో
దండకళాప్రచండభుజతాండవకీర్తికి రామమూర్తికిన్
రెండవసాటిదైవ మిఁక లేఁ డనుచున్ గడగట్టి భేరికా
డాండడడాండడాండనినదంబు లజాండము నిండ మత్తవే
దండము నెక్కి చాటెదను దా 34

టీ. కరుణాపయోనిధీ! దాశరథీ! భండనభీముఁడు=యుద్ధములందు భయమునుకొల్పువాఁడు; ఆర్త...వుడు=దీనులకు చుట్టమువంటివాఁడు, ఉజ్జ్వల....కీర్తికిన్=వెలుగొందుబాణములు, అమ్ములు పొదులుగల విలువిద్యయందు భయంకరమైన భుజములయందు తాండవించుచున్నకీర్తిగల శ్రీరామచంద్రునకు,

రెండవసాటిదైవము=మరియొకసమానమైన దేవుడులేడు, అను చున్=అనిపలుకుచు, గడకట్టి=బిరుదుకట్టుకొని, భేరికా....ంబు లున్=ధాం, ధాం, అనుధ్వనులచేత, అజాండము=బ్రహ్మాండ ము, నిండన్=నిండునటుల, మత్త వేదండముః=మదించిన ఏను గును, ఎక్కి, చాటెదః=చాటెదను.

తా. యుద్ధమునందు భయంకరుఁడును, విలువిద్యయం దు ఆరితేరినవాడును, దీనులరక్షించువాడును, అగు రాముఁడు వేఱొకడు లేడని దిక్కులు మోఁగునటుల చాటెదను.

చ. అవనిజకన్నుదోయితొగలందు వెలింగెడుసోమ జానకీ
కువలయనేత్రగబ్బిచనుగొండల నుండుఘనంబ మైథిలీ
నవనవయౌవనం బనువనంబునకుః మదదంతి వీవె కా
తవిలి భజింతు నెల్లపుడు దా 35

టీ. అవ....సోమ=సీతాదేవియొక్క కనుగవఅను కలు వలయందు విహరించెడు చంద్రుఁడా! జాన....లన్=సీతాదేవి యొక్క కొండలవంటి గొప్పకుచములయందు, ఉండు, ఘనం బ=ఉండుమేఘమా! మైథి....నకుః=సీతాదేవియొక్క నూత్న యౌవనము అను వనమునకు, మదదంతివి=మదించినఏనుగవు, ఈవెకా=నీవుగదా! తవిలి=అని ఎల్లపుడుః=సర్వకాలమం దును, భజింతున్=సేవింతును.

తా. రామా! సీతాదేవియొక్క కలువలవంటి కన్నుల కు చంద్రుడవై ఆమెచనుగొండలకు మేఘమై ఆమెయౌవన

మునకు మదపుటేనుగవై యున్న నిన్ను ఎల్లప్పుడును సేవిం చెదను.

చ. ఖరకరవంశజా విను మఖండితభూతపిశాచఢాకినీ
జ్వరపరితాపసర్పభయవారక మైనభవత్పదాబ్జవి
స్ఫురదురువజ్రపంజరముఁ జొచ్చితి నీయెడ దీనమానవో
ద్ధరబిరుదాంక మేమఱకు దా 36

టీ. కరుణాపయోనిధీ! దాశరధీ! ఖరకరవంశజా=సూర్య కులమునందుపుట్టినఓరామా! వినుము=ఆలకింపుము. అఖం.... కమైన=కొట్టుటకు శక్యముగాని దయ్యములు, పిశాచములు, ఢాకిని శాకిని మొదలగువాని జ్వరములు,పరితాపములు, పాము లవలనిభయములనుపోగొట్టగలదియైన,భవత్....రము=నీపాద పద్మములను అధికమైన వజ్రపంజరమందు చొచ్చితిన్=ప్రవే సించితిని. ఈయెడన్=ఈసమయమునందు, దీన....కమున్= దీనజనులను గాపాడు బిరుదమును, ఏమఱకుము = మరచి పోవకుము.

తా. సూర్యకులమున బుట్టిన రామా! పిశాచములు మొదలగువానివలన కలుగు బాధలను పోగొట్టగల నీపాద ములను వజ్రపంజరమున జొచ్చిన నను కాపాడుము. దీనపోషకు డవగు బిరుదమును మఱవకుము.

ఉ. జుర్రెదమీకథామృతము జుర్రెద మీపదకంజతోయమున్
జుర్రెద రామనామమున జొబ్బిలుచున్న సుధారసంబు నే

జుఱ్ఱెద జుఱ్ఱ జుఱ్ఱఁగ రుచుల్ గనువారిపదంబుఁ గూర్పవే
తఱ్ఱులతోడి పొత్తిడక దా 37

టీ. మీకథామృతము = మీకథలను అమృతమును, జుఱ్ఱెద, మీపదకంజతోయముల్ = మీపాదకమలములయందలి నీటిని, జుఱ్ఱెద, రామ....సంబు = 'రామ,, అను పేరునందు పొంగుచున్న అమృతమును, జుఱ్ఱెద, తఱ్ఱులతోడిపొత్తు = పశుప్రాయములతోడి స్నేహమును, ఇడక = నాకీయక, జుఱ్ఱ జుఱ్ఱగన్ = జుఱ్ఱగా జుఱ్ఱగా, రుచులు, కనువారిపదంబున్ = తెలిసికొనువారి సన్నిధిని, కూర్పవే = చేకూర్పవే.

తా. మీకథామృతమును, మీపాదజలములను, మీనామామృతమును, మనసార జుఱ్ఱెదను. దీనిమహిమ నెరిగినవారి స్నేహమును ఇమ్ము తెలియనివారి యొద్ద నన్నుంచకుము,

ఉ. ఘోరకృతాంతవీరభటకోటికి గుండెదిగుల్ దరిద్రతా
కారపిశాచసంహరణకార్యవినోది వికుంఠమందిర
ద్వారకవాటభేది నిజదాసజనావళి కెల్లప్రొద్దు నీ
తారకనామ మెన్నుకొన దా 38

టీ కరుణాపయోనిధీ! దాశరథీ! ఎన్నుకొనన్ = ఆలోచించుకొనగా, నీతారకనామము = సంసారమును తరింపజేయు నీపేరు, ఘోర....కోటికిన్ = భయంకరులును, వీరులును, అయిన, యమభటుల సమువాయమునకు, గుండెదిగుల్

గుండెభీతి, దరి....నోది = పేదరికమను దయ్యమును చణ్పుట యందు సంతసముగలది, ఎల్లప్రొద్దు=ఎల్లప్పుడును, నిజదాస జనావళికిన్ = తనసేవక సముదాయమునకు, వికు.... భేది = వైకుంఠము యొక్క వాకిటితలుపులను తెరచునట్టిది.

తా. నీపేరు యమభటులకు, భీతినికలిగించునదియు, దారిద్ర్యముపోగొట్టునదియు, వైకుంఠపు వాకిటితలుపు తెరచు నదియునై యున్నది.

ఉ. విన్నప మాలకింపు రఘువీర నహిప్రతి లోకమందు నా
కన్న దురాత్ముఁడుం బరమకారుణికోత్తమ వేల్పులందు నీ
కన్న మహాత్ముఁడుం బతితకల్మషదూరుఁడు లేఁడు గాన వి
ద్వన్నుత నీవె నాకు గతి దా 39

టీ. రఘువీర = రఘుకులమునపుట్టిన వీరుడా,! విన్నపము = నామనవిని, ఆలకించు=విను, లోకమందుకున్=లోకము నందు, నాకన్న, దురాత్ముఁడు = దుర్మార్గుఁడు, నహిప్రతి = మరియొకడు లేడు, పరమకారుణికోత్తమ = గొప్పదయగలవారి లో శ్రేష్ఠుడా! వేల్పులందున్ = దేవతలయందు, నీకన్న=నీకంటె, మహాత్ముఁడున్ = గొప్పవాఁడును, పతితకల్మషదూరుడు= పాపాత్ముల పాపములను బాపువాఁడు, లేఁడుగాన, విద్వన్నుత= పండితులచేఁ గొనియాడఁబడువాఁడా! నాకునీవేగతి = నాకునీవే శరణ్యము,

తా॥ రామా! మనుష్యులలో నాకంటె పాపాత్ముడును, దేవతలలో నీకంటె గొప్పవాడును లేడుగాన నామొరాలించి నన్ను రక్షింపుము.

ఉ॥ పెంపను దల్లివై కలుషబృందసమాగమ మొందకుండర
క్షింపను దండ్రివై మెయినసించున శేంద్రియరోగముల్ నివా
రింపను వెజ్జవై కృప గుఱించి పరంబుఁ దిరంబు గాఁగ స
త్సంపద లీయ నీవె గతి దాశరథీ కరుణాపయోనిధీ. 40

టీ॥ కరుణాపయోనిధీ? దాశరథీ, పెంపను దల్లివై = పెంచుటకు తల్లివై, కల...మము = పాపములసముదాయము, అంటు, ఒందకుండఁ = పొందకుండునటుల, రక్షింపను దండ్రివై = కాపాడుటకు తండ్రివై, మెయిఁ = దేహమున, నసి.... ముల్ = ఉండెడి పది యింద్రియముల సంకటములను, నివారింపను = పోగొట్టుటను, వెజ్జవై = వైద్యుడై, కృపన్ = దయను, గుఱించి = కలిగి, పరంబున్ = కైవల్యమును, తిరంబుగాఁగ = శాశ్వతమగునట్లు, సత్సంపదలు = మంచి సిరులు, ఈయఁ = ఇచ్చుటకు, నీవే గతి.

తా॥ రామా! పెంచుటకు తల్లివి, పాపము రాకుండ రక్షించుటకు తండ్రివి, ఇంద్రియరోగములు మాన్పుటకు వైద్యుడవు, సంపదలను, మోక్షమును ఇచ్చువాడవు. నాకన్నిటికి దిక్కు నీవే సుమీ.

ఉ॥ కుక్షి నజాండపంక్తు లొనఁగూర్చి చరాచర జంతుకోటిసం
రక్షణ సేయుతండ్రివి పరంపర నీతనయుండ నైన నా
పక్షము నీవు గావలదె పాపము లెన్నియొనర్చినన్ జగ
ద్రక్షక కర్తవీవె కద దా.... 41

టీ॥ కరుణాపయోనిధీ! దాశరథీ! కుక్షిన్=కడుపునందు, అజాండపంక్తులు=బ్రహ్మాండ సముదాయమును, ఒనఁగూర్చి = చేర్చిఉంచి, చరా....కోటిన్=కదలునవి కదలనవి యైనజీవకోటిని, సంరక్షణచేయు తండ్రి=పోషించెడు తండ్రివి, పాపములు, ఎన్ని ఒనర్చినను=చేసినను పరంపరన్ = ఆవరుసను, నీతనయుండన్ = నీకుమారుని యైన, నాపక్షము = నాదిక్కు నీవకావలదే = నీవు రావలదా! జగద్రక్షక = లోకములను పోషించువాడా! కర్తవు నీవు=సమస్తము చేయువాడవు, ఈవేకదా=నీవేగదా.

తా॥ రామా! సృష్టికర్తవగు నీవు నాకు తండ్రివి కుమారుడనైన నాతప్పులను మన్నించి నాపక్షమును పొంది నన్ను కాపాడుము.

ఉ॥ గద్దరియోగిహృత్కమలగంధరసానుభవంబుఁ జెందుపె
న్నిద్దపుగండుఁ దేఁటి ధరణిసుతకౌఁగిలి పంజరంబునన్
ముద్దులుగుల్కు రాచిలుక ముక్తినిధానమ రామ రాఁగదే
తద్దయు నేఁడు నాకడకు దా.... 42

టీ॥ కరుణాపయోనిధీ! దాశరథీ! గద్దరి....బున్=ధైర్యముగల యోగుల హృదయపద్మమునందలి సువాసనగల పూఁదేనెను చెందు....దేటి=పొందు కాంతిగల పెద్దతుమ్మెద, ధర....నన్=సీతాదేవి కౌగలియను పంజరమునకు రాచిలుకా! ముక్తినిధానమా=మోక్షనిధీ రామ, నేడు నాకడకున్=నేడు నాయొద్దకు, తద్దయున్=ప్రేమతో, రాఁగదే=రాకూడదా.

తా॥ రామా! యోగుల హృదయమునందు వసించువాడు నీవు దేవి కౌగిట సంతోషించువాడు! నాదరిజేరుము.

ఉ॥ కలియుగమర్త్యకోటి నినుఁ గన్గొనరానివిధంబొ భక్తవ
త్సలత వహింపవో చటులసాంద్రవిపద్దశవార్థిఁ గ్రుంకుచోఁ
బిలిచినఁ బల్కవింతమఱపే నరులిట్లనరాదుగాక నీ
తలఁపున లేదె సీతచెఱ దా.... 43

టీ॥ కరుణాపయోనిధీ! దాశరథీ! కలి....కోటి=కలియుగమందలి మనుష్య సముదాయము, నినున్=నిన్ను, కన్గొనరానివిధంబొ = తెలిసికొననేరకపోవుటయు, భక్తవత్సలత=భక్తులయందు ప్రేమయును వహింపవో=పొందవు, చటుల.... వార్థిన్=భయంకరమైన కష్టకాలమనెడి సముద్రమునందు, కుంకుచున్=మునుగుచు, పిలిచినన్=పిలిచినను, పల్కవు=పలుకవు, ఇంతమరుపె = ఇంతమరచిపోవుటయూ, నరులు = మనుష్యులు, ఇట్లు=ఈలాగున, అనరాదుగాక=అనదగదుగాని, నీ

తలపునన్=నీమనస్సునందు, సీతచెఱ=సీతాదేవియొక్క చెఱ (రావణుని పురంబునందుండునపుడు) లేదె=జ్ఞాపకము లేదా!

తా॥ రామా! పాపాత్ములగు కలికాలపు మనుష్యుల గాపాడవా! మే మన రాదుగాని సీతాదేవి చెఱయున్నపు డెటుల ఊరకొంటివి! మాపై ప్రేమలేదా?

చ॥ జనవర మీకథాళి విన సైఁపక కర్ణములందు ఘంటికా
నినదవినోదముల్ సలుపునీచునకున్ వర మిచ్చినావు ని
న్ననయము నమ్మికొల్చినమహాత్ముల కేమియొసంగెదో సనం
దనసుత మాకొసంగుమయ దా.... 44

టీ॥ కరుణాపయోనిధీ! దాశరథీ! జనవర=రాజా, మీకథావళి=మీకథల సముదాయమును, వినిద సైపక=విను టకుఇష్టములేక కర్ణములందున్=చెవులయందు, ఘంటికాని వినోదముల్=గంటచప్పుడు మొదలగు వేడుకలను, సలుపునీచు నకున్=చేయుచున్న క్రూరునకు, (హిరణ్యకశిపునకు) వరము=కోరిన కోరికను (మోక్షము) ఇచ్చినావు, నిను, అనయము=ఎప్పుడును, నమ్మి=నమ్మి కొల్చిన మహాత్ములకున్=సేవచేసిన వారికి, ఏమి, ఓసంగెదో, దానిన్=దానిని, మాకు ఓసంగము=ఇమ్ము.

తా॥ నీపై విరోధించిన రాక్షసునకు మోక్ష మిచ్చి

నావు నిన్ను నమ్మిసేవించు పుణ్యాత్ముల కేమి ఇచ్చెదవో నాకు దాని నిమ్ము.

ఉ॥ పాపము లొందు వేళ రణపన్నగభూతభయజ్వరాదులం
దాపద నొందు వేళ భరతాగ్రజ మిమ్ము భజించువారికిం
బ్రాపుగ నీవుఁ దమ్ముఁడిరుపక్కియలం జని తద్విపత్తిసం
తాపము మాన్పి కాతురఁట దా.... 45

టీ॥ కరుణాపయోనిధీ ! దాశరథీ ! పాపములు=పాపములు ఒందు వేళన్=పొందుసమయమందు, రణ....లందున్=యుద్ధము పాములు, పిశాచములు, జ్వరములు. మొదలగు వానియందు, ఆపదనొందు వేళన్ = కష్టమును పొందునపుడు, భరతాగ్రజ=రామచంద్రా మిమ్ము భజించువారికిన్=నిన్ను కొలుచువారికి, నీవు, నీతమ్ముడు, ఇరుపక్కియలన్=రెండు వైపులను, చని = వెళ్ళి, తద్వి.........పము=ఆపదల బాధను, మాన్పి = పోగొట్టి, కాతురట=రక్షింతురట.

తా॥ రామా ! ఏవిధముచేతనైనను భీతినొందిన నీ భక్తులను, నీవును, నీతమ్ముడునువచ్చి కాపాడుదురట.

ఉ॥ అగణితజన్మకర్మదురితాంబుధిలో బహుదుఃఖవీచికల్
దెగిపడ నీఁద లేక జగతీధవ నీపదభక్తినావచే
దగిలి తరింపఁ గోరితిఁ బదంపడి నాదుభయంబు మాన్పవే
తగదని చిత్తమం దిడక దా.... 46

టీ॥ కరుణాపయోనిధీ! దాశరథీ! జగతీధవ=ఓ రామా! ఆగ....లోన్ = లెక్కపెట్టుటకు వీలులేని జన్మములయందలి కర్మములవలన వచ్చిన పాపములను సముద్రమునందు, బహు దుఃఖముల్=అనేక విచారములను కెరటములు, తెగిపడన్= తెగిపడునటుల, ఈదలేక, పదంపడి=తరువాత, నీపదభక్తినావ చేన్=నీపాదజములయందలి భక్తియను పడవచేత, తగిలి= పూని, తరింపగోరితిని=దాట ప్రయత్నించితిని తగదు, అని,= రక్షింపరాదని, చిత్తమందు = మనస్సునందు, ఇడక=ఉంచు కొనక, నాదుభయంబున్, మాన్పవే=పోగొట్టుమా.

తా॥ పూర్వజన్మ కర్మను వచ్చిన పాపసముద్రమున మునిగిపోవుచు, నీపాదముల భక్తియను నావచే దాటనున్న నన్ను వేగముగా దాటించుము.

ఉ॥ నే నొనరించు పాపము లనేకములైనను నాదుజిహ్వకుం
బానకమయ్యె మీపరమపావననామము దొంటిచిల్కరా
మా నను@ంగావు మన్నతుదిమాటకు సద్గతిఁజెందెఁగావునన్
దాని ధరింపఁ గోరెదను దా.... 47

టీ॥ కరుణాపయోనిధీ ! దాశరథీ ! నేను....ఒనరించు= నేనుచేసిన పాపములు అనేకములు, ఐనను, నాదుజిహ్వకున్= నా నాలుకకు, మీ పరమపావననామము=మీ మిక్కిలి పవి త్రమైన పేరు, పానకము అయ్యెన్, దొంటిచిల్క=మునుపు

రాచిలుక, రామా, ననుగావుము అను తుదిమాటకున్=కడపటిమాటకు, సద్గతిఁ=పుణ్యలోకమును చెందెన్ = పొందెను కావునన్ = గాబట్టి దానిన్=ఆరామశబ్దమును, ధరింపన్ గోరదను=పొందగోరెదను.

తా॥ నేనెంత పాపాత్ముడనైనను నా నాలుకకు నీనామామృతము రుచిగానున్నది. మునుపు రాచిలుక రామా! యని పిలిచి కడసారి మాటకు అది పొందిన పుణ్యలోకమును నేనును పొందగోరెదను:

చ. పరధనముల్ హరించి పరభామల నంటిపరాన్న మబ్బినన్
మురిపము కానిమీఁదనగు మోస మెఱుంగదుమానసంబుదు
స్తర మిది. కాలకింకరగదాహతిపా ల్పడనీక మమ్ము నే
తటి దరిఁ జేర్చి కాచెదవొ దా.... 48

టీ॥ కరుణాపయోనిధీ! దాశరథీ! పరధనముల్ హరించి=ఇతరుల ధనమును దొంగిలించి, పరభామలనంటి=ఇతరస్త్రీలను ముట్టుకొని, పరాన్నమబ్బినన్=ఇతరులయింట అన్నము దొరకిన, మురిపముగాని=సంతోషమేకాని, మీఁదన్=మీఁదను, అగుమోసము, దుస్తరము = దాటజాలనిదిఁ కాలు........ పాలు = యమభటులచేత గుద్దులదెబ్బలకు వశముపడనీక, మమ్మున్ ఏతరిన్ = కాలమునందును, దరిజేర్చి=ఒడ్డునకుజేర్చి, కాచెదరో=రక్షించెదరో.

తా॥ పరధన, పరస్త్రీపరాన్నములకు సంతసించి, పై వచ్చుముప్పు నెరుంగకనుంటిని, నన్ను యమభటులపాలు పడకుండ గాచుట నీభారము.

ఉ. చేసితి ఘోరకృత్యములు చేసితి భాగవతాపచారముల్
చేసితి నన్యదైవములఁ జేరి భజించినవారి పొందు నేఁ
జేసిన నేరముల్ దలఁచి చిక్కులఁబెట్టకుమయ్య యయ్యనీ
దాసుఁడ నయ్య భద్రగిరి దా.... 49

టీ॥ కరుణాపయోనిధీ! దాశరథీ! ఘోరకృత్యములు= పాపకార్యములు, చేసితి, భాగవతాపచారముల్=మహాత్ములకు అపకారము చేసితిఁ అన్య....పొందు = ఇతర దేవ్రులను సేవించినవారి స్నేహమును, చేసితిన్ = నేచేసిన, నేరముల్ తలచి, చిక్కుల పెట్టకుము, అయ్య నీదాసుడను, అయ్యా.

తా॥ రామా ! పాపములను చేసితిని భగవద్భక్తులకు అపకారము చేసితిని, ఇతరదైవముల సేవించువారి స్నేహము చేసితిని, నన్ను చిక్కులుపెట్టక కాపాడుము, నీ సేవకుడను.

చ. పసులధనంబుఁ జూచి పరభామలఁ జూచి హరింపఁగోరుమ
ద్వసుతరమానసం బనెడు దొంగను బట్టి నిగూఢదాస్యవి
స్ఫురితవివేకపాశములఁ జుట్టి భవచ్చరణాంబనేమరు
త్తరువునఁ గట్టివేఁయుఁగదె దా.... 50

టీ. కరుణాపయోనిధీ! దాశరథీ! పరధనంబున్ చూచి= ఇతరుల ధనమునుచూచి, పరభామలఁ జూచి = పరస్త్రీలను చూచి, హరింపన్ =దొంగిలించుటకు, కోరు....సంబు=కోరు నట్టి నామనస్సు నెడిగజదొంగను, పట్టి=పట్టుకొని, నిరూ...లఁ= గట్టిదగు నా సేవవలన కలిగిన జ్ఞానమను తాళ్ళచేత, చుట్టి, భవచ్చరణంబు=నీపాదము, అనేకల్పవృక్షమునకు, కట్టివేయ గదే.

తా. రామా ! పరధనములందును, పరస్త్రీలయందును మోహముగల నామనస్సనెడి దొంగను నీపాదమను కల్ప వృక్షమునకు కట్టివేయుము.

చ॥ సలలితరామనామజపసార మెఱుంగను కాశికాపురీ
నిలయుఁడఁ గాను మీచరణనీరజరేణుమహాప్రభావముం
దెలియ నహల్య గాను జగతీవర నీదగు సత్యవాక్యముం
దలఁపఁగ రావణాసురునితమ్ముఁడఁ గాను భవద్విలాసముల్
తలఁచి నుతింప నాతరమె దా.... 51

టీ॥ కరుణాపయోనిధీ ! దాశరథీ ! సల....రము=మనో హరమైన రామనామముయొక్క ఫలితమును, ఎఱుఁగను=తెలి యుటకు కాసికాపురి నిలయుడనుగాను=కాశీపట్టణమున నున్న ఈశ్వరు డనుగాను, మీచ....మున్=మీపాదపద్మముయొక్క పుప్పొడి మహిమను తెలియఁ అహల్యఁ గాను, జగతీవర=

ఓరాజా ! నీదగు=నీయొక్క సత్యవాక్యమున్ = నీనిజమైన మాటలను, తెలియ, రావణాసురుని తమ్ముడన్=విభీషణుడను, కాను, భవద్విలాసముల్=నీచర్యలను తలచి, నుతింపన్=పొగడుటకు, నాతరమా=నావశమా ! (కాదు).

తా॥ రామా ! నీమహిమను తెలిసికొనుటకు ఈశ్వరుడను కాను, పాదమహిమను తెలిసికొనుటకు అహల్యను కాను, నీసత్యమైన మాటలను తెలియ విభీషణుడను కాను నీమహిమలను నేను ఎట్లు వర్ణింపగలను.

ఉ॥ పాతకులైన మీకృపకుఁ బాత్రులకారె తలంచి చూడఁజ
 ట్రాతికిఁ గల్గెఁ బావనమరాతికి రాజ్యసుఖంబు గల్గెదు
 ర్జాతికిఁ బుణ్యమబ్బెఁగపిజాతిమహత్త్వము నొందెఁగావునన్
 దాతవ యెట్టివారలకు దా.... 52

టీ॥ కరుణాపయోనిధీ ! దాశరథీ, పాతకులు=పాపాత్ములు ఐనన్=అయినను, మీకృపకున్=మీప్రేమకు, పాత్రులకారే=అర్హులుకారా, తలంచిచూడగ=ఆలోచించి చూడగా, చట్రాతికిన్=చాపరాయికి, పావనముకల్గె=పవిత్రము వచ్చెను, అరాతికిన్=శత్రువగు విభీషణునకు (రాక్షసుడైనను) రాజ్యసుఖంబుకల్గె, దుర్జాతికి=హీనజాతికి, పుణ్యము, అబ్బెన్=లభించెను, కపిజాతికి=కోతులకులము, మహత్త్వము = గొప్పతనము, ఒందెన్=పొందెను కావునన్=కాబట్టి, ఎట్టివారలకు=

ఎంతపాపాత్ములకైనను దాతవ = నీవుకోరిన కోరిక లిచ్చు వాడవే.

తా॥ ఱాయిగానున్న అహల్యకు ప్రాణ మిచ్చితివి. రాక్షసుడైనను విభీషణునకు రాజ్యము ఇచ్చితివి, శబరికి పుణ్యలోకము ఇచ్చితివి, కోతులకు గౌరవము నిచ్చితివి, కనుక నీవెట్టివారికైనను కాపాడుదువని నమ్మియున్నాను.

ఉ॥ నామకపాతకవ్రజము మాన్ప నగణ్యము చిత్రగుప్తుఁడే
మేమని వ్రాయునో శమనుఁ డేమి విధించునో కాలకింకర
స్తోమ మొనర్చు బేమొ వినఁ జొప్పడ దింతకుమున్నె దీనచిం
తామణి యెట్లు గాచెదవొ దా.... 53

టీ॥ కరుణాపయోనిధీ! దాశరథీ! నామకపాతకవ్రజము=నాపాపముల సముదాయము, మాన్పన్=పోగొట్టుటకు, అగణ్యము=లెక్కింపశక్యముకానిది, చిత్రగుప్తుడు=యమధర్మరాజుయొద్దనుండు వ్రాతగాడు, ఏమని వ్రాయునో, శమనుడు=యముడు, ఏమి=ఏలాగున, విధించునో=ఏర్పాటుచేయునో, కాల.........మము=యమభటుల సముదాయము, ఒనర్చుట, ఏమొ=ఏమిబాధ పెట్టెదరో, వినన్=వినుటకు, చొప్పడదు=వలనుపడదు, ఇంతకుమున్నె=వారు నన్ను బాధించకమునుపే, దీనచింతామణి=దీనులకోరికలు తీర్చువాడా, ఎట్లుకాచెదవో=ఎటుల రక్షించెదవో.

తా॥ రామా! నేను కడుపాపాత్ముడను, చిత్రగుప్తుడు ఏమివ్రాయునో, యముడేమి ఆజ్ఞాపించునో, యమభటులెంత బాధింతురో తెలియదు, వారు నన్ను బాధింపకముందే రక్షింపుము.

ఉ॥ దాసినచుట్టమా శబరి దాని దయామతి నేలినావు నీ
దాసునిదాసుఁడా గుహుఁడు తావకదాస్య మొసంగినావు నే
జేసినపాపమా వినుతి సేసినఁ గావవు కావు మయ్య నీ
దాసులలోన నే నొకఁడ దా.... 54

టీ॥ కరుణాపయోనిధీ! దాశరథీ! శబరి, దాసినచుట్టమా=దగ్గరబంధువా! దానిన్=దానిని, దయామతిన్=దయగల మనస్సుతో, ఏలినావు=కాపాడినావు, గుహుఁడు, నీదాసుని దాసుడా=నీసేవకునకు సేవకుడా! తావకదాస్యము=నీ సేవను, ఒసంగినావు=ఇచ్చినావు, నేజేసిన పాపమా, వినుతి జేసినన్=ప్రార్థించినను, కావవు=కాపాడవు, నీదాసులలోన=నీసేవకులలోన, నే నొకడ కావుమయ్య=కాపాడుమయ్య.

తా॥ రామా! నీ కెట్టిచుట్టముని శబరికి వరమిచ్చితివి, నీసేవకుని సేవకుడా గుహునకు నీసేవ నిచ్చితివి. నేనుమాత్రము కానా! నన్ను గాపాడవేమి, రక్షింపుము.

ఉ॥ దీక్ష వహించి నాకొలఁది దీనుల నెందఱిఁగాచితో జగ
ద్రక్షక తొల్లి యాద్రుపదరాజతనూజ తలంచినంతనే

సాక్షియమైనవల్వలిడి తక్కట నామొఱ చిత్తగించి ప్ర
త్యక్షము గావ వేమిటికి దా.... 55

టీ॥ కరుణాపయోనిధీ ! దాశరథీ! దీక్షవహించి=పట్టు దలనుపట్టి నాకొలఁది సీచులన్=నావంటి దీనులను, ఎందఱిన్= ఎందరిని, కాఁచితో=కాపాడితివో, జగద్రక్షక=లోకముల నేలువాఁడా ! తొల్లి=ముందు, అద్రుపదరాజతనూజ=ద్రౌపది, తలంచినంతనే=తలఁచుకొనునంతనే, సాక్షియము=తఱుఁగలేనివి, ఐనవల్వలు=అయిన చీరెలు, ఇడితి=ఇచ్చితి, అక్కట= అయ్యో; నామొఱచిత్తగించి=నాప్రార్థన ఆలకించి, ప్రత్యక్షము, కావు, ఏమిటికి=ఏంకుచేత.

తా॥ రామా ! నావంటివారల నెందరిని కాపాడలేదు తలచినంతనే ద్రౌపదికి చీర లిచ్చి రక్షించలేదా ? నామొర విని నన్నేల రక్షింపవు. వచ్చి రక్షింపుము.

ఉ॥ నీలఘనాభమూర్తివగు నిన్నుఁ గనుంగొనఁగోరి వేడినన్
జాలము సేసి దాఁగెదవు సంస్తుతికెక్కిన రామనామమే
మూలను దాఁచుకోఁగలవు ముక్తికి బ్రాపది పాపమూలకు
ద్దాలము గాదె మాయెఁకల దా.... 56

టీ॥ నీల=నల్లనైన, ఘనాభ=మేఘమువంటి కాంతిగల, మూర్తివి=శరీరము గలవాడవు, అగునిన్ను, కనుంగొనగోరి= చూడగోరి, వేడినన్=వేడుకొనినను, జాలముచేసి=మాయ

చేసి, దాఁగెదవు, సంస్తుతికిన్=కొనియాడుటకు ఎక్కిన రామనామమున్=వచ్చిన రామనామమును, ఏమూలలను=ఏస్థలమున, దాచుకోఁగలవు=మఱుఁగుపెట్టుకొనఁగలవు, అది=ఆరామనామము, మాయెడలన్=మాయందు, ముక్తిన్=మోక్షమునకు, ప్రాపు=ఆధారము పాప... లము=పాపమను దుంపకు గుద్దలి. కాదే=కాదా?

తా॥ రామా! నల్లని నీదేహమును నేను చూడఁగోరఁగా మాయ చేసి దాఁచుచుంటివి, రూపమును దాఁచికొనఁగలవు గాని, కొనియాడఁదగిన రామనామము నెచట దాఁచుకొనఁగలవు. అది మోక్షసాధనము పాపములను బాపునది.

చ॥ వలదు పరాకు భక్తజనవత్సల నీచరితంబు వమ్ముగా
వలదు పరాకు నీబిరుదు వజ్రమువంటిది కావ కూరకే
వలదు పరాకు నాదురితవార్ధికిఁ జెప్పవుగా మనంబులోఁ
దలఁతుమెకా నిరంతరము దా.... 57

టీ॥ భక్తజనవత్సల=భక్తులగుమనుష్యులయందుప్రేమకలవాఁడా! పరాకు వలదు, నీచరితమ్ము=నీకథ, వమ్ముకాన్=ఫలితములేనిదగునటుల, పరాకు వలదు, నీబిరుదు=దీనులగు జనులను రక్షించు నీబిరుదు, వజ్రమువంటిది=చీల్చ శక్యముగానిది, కావకే=కాపాడకయే పరాకు వలదు, నిన్ను నాదురిత

వార్ధికిన్ = నాపాపమను సముద్రమును దాటుటకు, తెప్పవు గాఁ = నావగా, మనంబులోన్ = మనస్సునందు, నిరంతర ముసు = ఎల్లప్పుడును, తలంతుముకా=తలంచెదముగదా !

తా॥ రామా! భక్తవత్సలుఁడు, నమ్మినవారి కోరికలు తీర్చువాఁడు అను నీబిరుదులను వ్యర్థముసేయక పొరపాటు పడక నన్ను రక్షింపుము.

ఉ॥ తప్పు లెఱుంగలేక దురితంబులు సేసితి నంటి నీవు మా
యప్పవుగావు మంటినిఁక నన్యులకున్ నుదురంట నంటి నీ
కొప్పిదమైన దాసజను లొప్పినబంటుకు బంట నంటి నా
తప్పులకెల్ల నీవె గతి దా.... 58

టీ॥ తప్పులు=దోసములు, ఎఱుంగలేక = తెలియలేక = తెలిసికొనలేక, దురితంబులు = పాపములు, చేసితిఁ = చేసితి నని, అంటి నీవు మాయప్పవు=మాతండ్రివి, కావుము=రక్షింపుము, అంటిన్, ఇకన్=ఇటుమీఁద అన్యులకున్=ఇతరులకు, నుదురు=నొసలు, అంటన్=ముట్టుకొని, (శిరమున చేతులుచేర్చి నమస్కరించి) అంటిఁ=అంటిని, నీకు, ఒప్పిదము=ఇష్టము, ఐన, దాసజనులు, సేవకులు, ఒప్పినబంటుకుఁ=ప్రేమగల సేవకునకు, బంటఁ = సేవకుడను, అంటిఁ, నాతప్పులకెల్లన్ = నాదోసముల కన్నిటికి, నీవేగతి=పోగొట్టుటకు నీవే దిక్కు.

తా॥ నేను తెలియక పాపములు చేసితిని కాపాడు మంటిని, మాతండ్రి వంటిని, నీబంటునకు బంటునంటి నన్ను గాపాడుము.

చ॥ ఇతఁడు దురాత్ముఁడంచుజనులెన్నఁగనాఱడిఁగొంటినే నెపో
పతితుఁడ నంటి నోపరమపావనమూర్తివి నీవు గల్గ నే
నితరుల వేఁడ నంటి నిహమిచ్చినసిమ్ము, పరంబొసంగుమీ
యతులితరామనామమధురాక్షరపాళి నిరంతరంబు హృ
ద్గతమని నమ్మి కొల్చెదను దా.... 59

టీ॥ కరుణాపయోనిధీ! దాశరథీ! ఇతఁడు, దురాత్ముడు=పాపాత్ముఁడు అంచున్=అనుచు, జనులు=మనుష్యులు, ఎన్నగన్=ఎంచగా, ఆరడిన్=అపకీర్తిని, కొంటిని=పొందితిని, పతితుడన్=పాపాత్ముడను, నేనెపో, నేనేసుమీ, అంటిన్=అంటిని, ఓపరమ=ఓఅధికుడా, లోకపావనమూర్తివి=లోకము లకు పవిత్రమైన శరీరము గలవాడవు, నీవు, కల్గన్=నీవుండగా నేన్=నేను, ఇతరులకున్=నీవుగాక మరియొక దేవుని, వేడన్=కొలువను, అంటిన్, ఇహము=ఈలోకసౌఖ్యము, ఇచ్చితివేని=ఇచ్చినయెడల, ఇమ్ము, పరంబున్=మోక్షమును, ఒసంగుమి=తప్పక ఈయుమూ, అతు....పాళి=సాటిలేని రామ అను పేరు యొక్క తీయని అక్షరముల పంక్తిని, నిరంతరంబు=ఎల్లకాల మును, హృద్గతము=నామనస్సునందున్నవే అని, నమ్మి, కొల్చెదను=సేవించెదను.

తా॥ నన్ను పాపాత్ముడని లోకులు నిందించినను భరించితిని, పాపాత్ముడ నేనని చెప్పుకొంటిని, నిన్నుగాక యితరులను సేవించనంటిని. ఈలోకమున సౌఖ్యమిచ్చినను ఈయక పోయినను మోక్షము నిమ్మంటిని, నేను మీనామమును మనస్సునందుంచి సేవించుచుంటిని.

ఉ॥ అంచిత మైననీదుకరుణామృతసారము నాదుపైనిఁ బ్రో
క్షించినఁ జాలు దాన నిరసించెదఁ నాదురితంబులెల్లఁ దూ
లించెద వైరివర్గ మెడలించెదఁ గోర్కుల నీదుబంటనై
దంచెదఁ గాలకింకరుల దా.... 60

టీ॥ అంచితమైన=శ్రేష్టమైన, నీను, కరుణామృతసారము, పేరిమామృతతేటను, నాదుపైని=నామీద, ప్రోక్షించిన=చల్లిన, చాలు, దాన=దానిచేత, నాదురితంబులెల్లన్=నాపాపములన్నింటిని, నిరసించెద=పోగొట్టుకొనియెదను, వైరివర్గమును=శత్రువుల సముదాయమును, దూలించెద=తరిమివేయుదును, కోర్కుల్=చెడుకోరికలను, ఎడలించెదన్=తోసివేయుదును, నీకుబంటన్=నీసేవకుడను, ఐ, కాలకింకరులను=యమభటులను, దంచెద=మొత్తెదను.

తా॥ రామా! నీపవిత్రమగు నామామృతమును నాపై చల్లినయెడల దానితో పాపములను పోగొట్టుకొనియెదను, శత్రువులను గెలిచెదను, కోరికలను విడుతును, యమభటులను పారదోలుదును, నీబంటనై యుండెదను.

చ॥ జలనిధు లేడు నొక్కమొగిఁ జక్కికిఁదెచ్చె శరంబుఱాతినిం
పలరగఁ జేసె నాతిగఁ బదాబ్జపరాగము నీచరిత్రముఁ
జలజభవాదినిర్జరులు సన్నుతి సేయఁగ లేరు గావునం
దలఁప నగణ్యమయ్య యిది దా.... 61

టీ॥ శరంబు=నీబాణము, జలనిధులు ఏడున్=ఏడుసముద్రములను, ఒక్క మొగిన్=ఒక్కమాటుగా, చక్కికిన్=ఒకస్థలమునకు, తెచ్చెన్ = తెచ్చెను, పాదాబ్జపరాగము = పాదపద్మములధూళి, ఱాతిని, ఇంపలరన్ = ఇంపుమీరగా, నాతిగన్ = స్త్రీనిగా, చేసెన్=చేసెను, నీచరిత్రమున్=నీకథను జలజభవాదినిర్జరులు=బ్రహ్మమొదలగు దేవతలు, సన్నుతిసేయగన్ లేరు = కొనియాడజాలరు, కావునన్=కనుక, ఇది= ఈనీమహిమ, తలపన్=ఆలోచింపగా అగణ్యమయ్యా=లెక్కింపశక్యముకానిదయ్యా !

తా॥ రామా! నీబాణ మొక్కటి ఏడుసముద్రములను ఒకచోట గూర్చెను, పదధూళి ఱాతిని స్త్రీనిగా జేసెను, నీకథలను బ్రహ్మాదిదేవతలు కొనియాడజాలరు అయిన నేనెంతవాఁడను.

ఉ॥ కోఁతికి శక్యమా యసురకోటుల గెల్వను గెల్చెఁబో నిజం
బాతనిమేన శీతకరుఁ డౌట దవానలుఁ డెట్టివింత మా
సీతపతివ్రతామహిమ సేవకుభాగ్యము మీకటాక్షముఁ
ధాతకు శక్యమా పొగడ దా.... 62

టీ॥ అసురకోటులన్=రాక్షస సముదాయమును, గెల్వ ను=జయించుటకు, కోతికిన్ శక్యమా, గెల్చెచో = గెల్చెనను కొందము, దవానలుడు=అగ్ని, ఆతనిమేనన్=వాని శరీరము నందు, శీతకరుఁడు=చల్లని కిరణములుకలవాడు, ఔట=అగుట, ఎట్టివింత=ఎంత ఆశ్చర్యము, మాసీత పతివ్రతామహిమ=మా తల్లిసీతమ్మయొక్క పతిభక్తిప్రభావము, సేవకు భాగ్యము= మిమ్ము కొలుచువానిభాగ్యము, మీకటాక్షముల్=మీ ప్రేమను గల క్రీగంటిచూపును, పొగడన్ = పొగుడుటకు, ధాతకున్= బ్రహ్మకు అయినను శక్యమా! కాదు.

తా॥ రామా! ఒకకోతిరాక్షసులను జయించుటయా! జయించినను ఆతని శరీరమునకు అగ్ని చంద్రునివలె చల్లగ నుండుటా! ఎంతవింత ఇది మాతల్లి సీతమ్మప్రభావము. నీ బంటు అగుట ఆంజనేయుని భాగ్యము నీకడకంటిచూపుల మహిమను బ్రహ్మయైనను కొనియాడనగునా.

ఉ. భూపలలామ రామ రఘుపుంగవ రామ త్రిలోకరాజ్యసం
స్థాపన రామ మోక్షఫలదాయక రామ మదీయపాపముల్
పాపఁగదయ్య రామ నినుఁ బ్రస్తుతి సేసెదనయ్య రామ సీ
తాపతి రామ భద్రగిరి దా.... 63

టీ॥ భూపలలామరామ=రాజులలో అధికుడవగు ఓ రామా!, రఘుపుంగవరామ=రాఘుకులమునకు పుట్టిన అధికుడ

వగు రామా! త్రిలో...రామ=మూడులోకములయందును రాజ్యమును స్థాపించిన రామ, మోక్షఫలదాయకరామ=మోక్షములిచ్చువాడ వగురామా, మదీయపాపములు=నాపాపములను పాపగదయ్య=పోగొట్టవయ్య, రామ నినున్, ప్రస్తుతిచేసెదన్=కొనియాడెదను, రామా! సీతాపతిరామ=సీతకు భర్తవైన రామా, రామ కరుణాప........రథీ

తా॥ రాజులలో అధికుడా! ఓరఘువంశమునబుట్టిన శ్రేష్ఠుడా! మూడులోకములను రాజ్యము నిలిపినవాడా! మోక్షము నిచ్చువాడా! సీతాపతియగు రామా! నిన్ను సేవించెద. పాపములు బాపుము.

ఉ॥ నీసహజంబు సాత్త్వికము నీవిడిపట్టు సుధాపయోధి ప
ద్మాసనుఁ డాత్మజుండు కమలాలయ నీప్రియురాలు నీకు సిం
హాసన మిద్ధరిత్రి గొడు గాకస మక్షులు చంద్రభాస్కరుల్
నీసుమతల్ప మాదిఫణి నీవె సమస్తముఁ గొల్చినట్టి నీ
దాసులభాగ్య మెట్టిదయ దా.... 64

టీ॥ సాత్త్వికము = సత్వగుణము, నీసహజంబు=నీతో కూడ పుట్టినది సుధాపయోధి = పాలసముద్రము, నీవిడినట్టు=నీవుండుస్థలము, పద్మాసనుఁడు=బ్రహ్మ, ఆత్మజుండు=కొడుకు, కమలాలయ = లక్ష్మీదేవి, నీప్రియురాలు = నీభార్య, ఇద్ధరిత్రి=ఈభూమి నీకు, సింహాసనము = సింహరూపముగల కూర్చుం

డెసుగద్దె, ఆకాసము, గొడుగు, చంద్రభాస్కరుల్=సూర్య చంద్రులు, అక్షులు=కన్నులు, ఆధిఫణి= మొదటిపాము నీ సుమతల్పము = నీపూలపాన్పు, సమస్తమున్=అంతయు, నీవే, ఇట్లైసన్ను, గొల్చినట్టి, నీదాసులభాగ్య మెట్టిదయు=నీదాసుల భాగ్యము ఎంతపుణ్యమునిచ్చునది?

తా॥ సాత్వికము నీతో బుట్టినది పాలసముద్రము నీ వుండుస్థలము, బ్రహ్మ నీకొడుకు, లక్ష్మి నీభార్య, భూమి నీ పీఠము, సూర్యచంద్రులు నీకన్నులు ఇట్టి ప్రపంచమే నీవైన నిన్ను కొల్చువారిభాగ్య మెంతగొప్పదై యుండును.

చ॥ చరణము సోఁకినట్టిశిల జవ్వనిరూపగు టొక్కవింత సు
స్థిరముగ నీటిపై గిరులు దేలిన దొక్కటివింతగాని మీ
స్మరణఁ దనర్చుమానవులు సద్గతిఁజెందిన దెంతవింత? యీ
ధరను ధరాత్మజారమణ దా.... 65

టీ॥ ధరాత్మజారమణ=సీతాపతీ, దాశరథీ, ధరను= భూమియందు, నీచరణముసోకినట్టిశిల=నీపాదము తగిలినరాయి జవ్వనిరూపు=స్త్రీరూపము- అగుట, ఒక్కవింత, సుస్థిరముగన్=మిక్కిలి స్థిరముగా నీటిపై=నీటిమీద, గిరులు=కొండలు, తేలినది, ఒకటివింత, కాని మీస్మరణన్=మిమ్ము తలంచుటయందు, తనర్చు మానవులు=ఒనర్చు మనుష్యులు, సద్గతిన్=ఉత్తమలోకమును, చెందిన=పొందినది, ఎంతవింత=ఎంత ఆశ్చర్యము.

తా॥ సీతాపతియగు రామా! నీపాదములు తగలిన రాయి స్త్రీయగుటయు, నీటిపై రాళ్లనువైచి సేతువుకట్టుటయు వింతయైనను నిన్ను తలచువారు మోక్షప్రాప్తులగుట వింత కాదు.

ఉ॥ దైవము తల్లి దండ్రి తగుదాత గురుండు సఖుండునిన్నెకా
భావనసేయుచున్న తఱిఁ బాపములెల్ల మనోవికారదు
ర్భావితుఁ జేయుచున్నవి కృపామతివై ననుఁ గావు మీజగ
త్పావనమూర్తి భద్రగిరి దా.... 66

టీ॥ జగత్పావనమూర్తి = మూఁడులోకములను పావనముచేయు రూపముకలవాఁడా (రామా) దైవము, తల్లి, దండ్రి తగుదాత_కోరినకోరికలను ఇచ్చువాఁడా; గురుండు, సఖుడు= స్నేహితుడు, నిన్నే కా=నీవేగదా యని, భావనసేయుచున్న తఱిన్ _ తలంచుచున్న సమయమునందున, పాపములెల్ల= పాతకములన్నియు, మనోవికారదుర్భావితున్ = మనస్సునందలి వికారములచేత చెడినమనస్సుకలవానిగా, చేయుచున్నవి, నన్ను, కృపామతివై =కరుణగల మనస్సుకలవాడవై, కావుమీ_కాపాడుమీ

తా॥ రామా! తల్లివి, తండ్రివి, దాతవు, గురుడవు, స్నేహితుడవు, నీవే యని నమ్మిన నన్ను కాపాడుము.

ఉ॥ వాసవరాజ్యభోగసుఖవార్ధిని దేలుప్రభుత్వమబ్బినన్,
ఆసకుమేర లేదు కనకాద్రిసమానధనంబుఁగూర్చినం,గాసు

వెంటరాదు కని కానకచేసినపుణ్యపాపముల్, వీసరపోవనీవు
పదివేలకుఁజాలుభవంబుకోల్లనీ, దాసునిగాఁగనేలికొనుదా

టీ॥ (కరుణాపయోనిధీ! దాశరథీ!) వాస.... ర్థిన్=దేవేంద్రరాజ్యభోగములయొక్క సౌఖ్యమనెడి సముద్రమున తేలు ప్రభుత్వము=తేలెడు ఆధిపత్యము, అబ్బినన్=లభించినను, ఆసకున్, మేర=హద్దు, లేదు, కనకా........ధనంబున్=మేరుపుహాడవృథనమును, కూర్చినన్=చేర్చినను, కాసును=కాసైనను, వెంటరాదు, కని, కానక=తెలిసి తెలియక, చేసిన పుణ్యపాపములు, వీసరపోవనీవు=తక్కువకానీయవు, పదివేలకున్=పదివేలకు (ఆధనము) చాలు=చాలును, భవంబునొల్లన్=పుట్టుకను మరికోరను, నీదాసునిగాఁగన్=నీసేవకునిగా, ఏలికొను=పాలించుము.

తా॥ ఇంద్రపదవివచ్చినను, ఆశకు అంతములేదు. ఎంత ధనము ఉన్నను అంతమున కాసైనను వెంటరాదు. నాకాధనమును, ఇహమును అక్కరలేదు. నన్ను నీదాసునిగా జేసికొని కాపాడుము.

ఉ॥ సూరిజనుల్ దయాపరులు సూనృతవాదులలుబ్ధమానవుల్
వీరపతివ్రతాంగనలు విప్రులు గోవులు వేదముల్ మహీ
భారముఁ దాల్పఁగా జనులు పావనమైన పరోపకార స
త్కారమెఱుంగలేరకట దా.... 68

టీ॥ సూరిజనుల్=పండితులైనవారును, దయాపరులు=దయకలవారును, సూనృతవాదులు=సత్యము పలికెడువారు, అలుబ్ధమానవుల్=దురాశలేనివారు, వీరవతివ్రతాంగనలు=విశుద్ధవనితులైన పతిభక్తికలవారును, విప్రులు=బ్రాహ్మణులు, గోవులు=ఆవులు, వేదముల్=వేదములును, మహీభారమున్=భూమి యొక్క బరువును, దాల్పగా=ధరింపగా, అకటా=అయ్యో, జనులు, పావనము, అయిన, పరోపకారసత్కారము=ఇతరులకు ఉపకారము చేయువారికి చేయదగిన మర్యాదను, ఎఱుంగలేరు=తెలియజాలరు.

తా॥ పండితులు, మొదలగువారు పరోపకారమునకై భూభారమును మోయుచున్నను ఈ మనుష్యులుమాత్రము తగినసేవచేయకున్నారు.

ఉ॥ వారిచరావతారమున వారిధిలోఁ జొరఁబాఱి క్రోధవి
స్తారగుఁడైనయా నిగమతస్కరవీరనిశాచరేంద్రునిం
జేరి వధించి వేదముల చిక్కెడలించి విరించికిన్ మహో
దారత నిచ్చి తీవె కదా దా.... 69

టీ॥ వారి చరావతారమున = మత్స్యావతారమున, వారధిలోన్ = సముద్రములోన, చొరఁబాఱి = ప్రవేశించి, క్రోధవిస్తారగుఁడై=మిక్కిలి కోపముగల, ఐన........నిగ=అయిన ఆ వేదములను దొంగిలించిన వీరుడగు సోముడను

రాక్షసుని, వధించి,=చంపి, వేదములచిక్కు=వేదముల బాధను, ఎడలించి=పోగొట్టి, విరించికిన్=బ్రహ్మకు, మహోదారతన్= మిక్కిలి అధిఖ్యతతో ఈవే ...కదా=నీవేకదా.

తా. మున్ను మత్స్యావతారమున సముద్రమున జొచ్చి సోమకాసురుని చంపి వేదములను తెచ్చి బ్రహ్మకు ఇచ్చిన మహోదారవు నీవేకదా.

చ. కర మనురక్తి మంథరముఁ గవ్వముగా నహిరాజు త్రాడుగా
దొరకొని దేవదానవులు దుగ్ధపయోధిమథించుచున్నచో
ధరము చలింపలోకములు తల్లడ మందఁగఁ గూర్మమై ధరా
ధరము ధరించి తీవె కద దా.... 70

టీ. కరము=మిక్కిలి, అనురక్తిన్=ప్రేమతో, మంధరమున్ = మందరపర్వతమును, కవ్వముగాన్, అహిరాజు = వాసుకి, త్రాడుగాన్=కవ్వపుత్రాడుగా, దొఱకొని=ఏర్పాటు చేసుకొని, దేవదానవులు=దేవతులును, రాక్షసులును, దుగ్ధపయోధి=పాలసముద్రమును, మథించుచున్నచో = చిలుకునపుడు, ధరము=భూమి చలింపన్=వడకగా, లోకములు, తల్లడమందగన్=భీతినిపొందగా కూర్మమై=తాబేలై, ధరాధరము = ఆమంధరపర్వతమును, ఈవ=నీవే, ధరించితివి= ధరించితివి.

తా. దేవతలు, రాక్షసులు పాలసముద్రమును మథించునపుడు మంధరపర్వతమును మూపుయందు ధరించి లోకమును కాపాడినవాడు నీవేకదా ?

ఉ. ధారుణిఁ జాపఁ జుట్టినవిధంబునఁ గైకొని హేమనేత్రుఁ డవ్వారిధిలోన డాఁగినను వానివధించి వరాహమూర్తివై ధారుణిఁ దొంటికైవడిని దక్షిణశృంగమునన్ ధరించి విస్తార మొనర్చి తీవె కద దా.... 71

టీ. హేమనేత్రుఁడు=హిరణ్యాక్షుడు; ధారుణిన్ = భూమిని, చాపన్=చాపను చుట్టినవిధంబునన్=చుట్టినరీతిగా, కైకొని=ఎత్తుకొని, అవ్వారిధిలోన్=ఆసముద్రములో, డాగినన్ = దాగినప్పటికిని; వరాహమూర్తివై = పందిరూపమును ధరించి, ధారుణిన్=భూమిని, దక్షిణశృంగమునన్=కుడికోరతోడ, ధరించి=తాల్చి, తొంటికైవడిన్=మునపటివలె, విస్తారము=ఎక్కువ, ఈవె = నీవె, ఒనర్చితివికదా=చేసితివికదా.

తా. హిరణ్యాక్షుఁడు భూమిని చాపచుట్టగా చుట్టినప్పుడు, వరాహరూపమున భూమిని కుడికొమ్ము నందుంచి భూమిని మునుపటివలె నుద్ధరించలేదా.

చ. పెట పెట నుక్కుఁగంబమున భీకరదంతనఖాంకురప్రభాపటములఁ గప్ప నుప్పతిలి భండనవీథి నృసింహాభీకర

స్ఫుటపటుశక్తి హేమకశిపుఁ విదళించి సురారిపట్టి నం
తటఁ గృప జూచి తీవె కద దా.... 72

టీ. ఉక్కుకంబమున = ఇనుపస్తంభమందు, పెటపెట= పెటపెటమని చప్పుడగునటుల, భీకర....లము = భయంకరమైన కోరలు గోళ్ళుకొనలు కాంతిసముదాయము, కప్పఁ = అంతటను వ్యాపింపగా, ఉప్పతిలి=పుట్టి భండనవీథిఁ=యుద్ధరంగమున, నృసి....శక్తి = నరసింహావతారముయొక్క భీకరమైన స్వచ్ఛమైన గట్టిదియైన బలముచేత, హేమకశిపుఁ = హిరణ్యకశిపును, కదలించి=చీల్చి, అంతటఁ=అటుతరువాత, సురారిపట్టిన్=వానికొడుకు ప్రహ్లాదుని, కృపఁ=ప్రేమతోడ, ఈవె = నీవె చూచితివిగదా=చూచినావుగదా,

తా. రామా! భయంకరమైన, నరసింహావతారమున స్తంభమునబుట్టి హిరణ్యకశిపుఁచంపి వానికొడుకగు ప్రహ్లాదుని భక్తునిగా చేసుకొనలేదా?

చ. పదయుగళంబు భూగగనభాగములన్ వెస నూని విక్రమా
స్పద మగునబ్బలీంద్రు నొకపాదమునం దలకిందనొత్తి
మే, లొదవజగత్రయంబుఁబురుహూతునకియ్యవటుండవైన
చి, త్పదమలమూర్తి వీవెకద దా.... 73

టీ. పదయుగళంబున్ = రెండుపాదములను, భూగగన భాగములన్=భూమ్యాకాశములందు, వెసన్=ఒప్పునట్లుగా!

ఊని=నొక్కి, విక్రమాస్పదము= పరాక్రమపుస్థానము, అగు నబ్బలీంద్రున్=ఆబలిచక్రవర్తిని, ఒకపాదమునన్=ఒకపాదము చేత, తల, క్రిందన్=క్రిందికి ఒత్తి=నొక్కి, ఒదవన్=కలుగు నట్లు, జగత్త్రయంబు=మూడులోకములును పురుహూతునకు= దేవేంద్రునకు, ఇయ్యన్=ఇచ్చుటకొఱకు, వటుండవు=బ్రహ్మ చారివి, ఐన, చిత్పదమమూర్తి ఈవెకద=చిదానందరూపమున కలవాడవునీవేకదా !

తా. రెండుపాదముల చేతను భూమ్యాకాశములును ఒకపాదమున బలిని అడచి మూడులోకములనుదేవేంద్రున కిచ్చిన మాయవటుడవు నీవేకదా ! రామా.

చ. ఇరువదియొక్కమాఱు ధరణీశుల నెల్ల వధించి తత్కళే
బరరుధిర ప్రవాహమునఁ బైతృకతర్పణ మొప్పఁ జేసి భూ
సురవరకోటికిన్ ముదము సొప్పడ భార్గవరామమూర్తివై
ధరణి నొసంగి తీవెకద దా.... 74

టీ. ఇరువదియొక్కమారు, ధరణీశులన్ = రాజులను, ఎల్లన్=అందరిని వధించి=చంపి, తత్క....మునన్=ఆశరీరమున నుండి కారురక్తమువలన, ఒప్పన్=ఒప్పునట్లుగా, పైతృకతర్ప ణము=పిత్రుతర్పణమును, చేసి, భూసురకోటికిన్=బ్రాహ్మణ సముదాయమునకు, ముదము = సంతోషము, చొప్పడన్ = కలుగులాగున, భార్గవరామమూర్తివి=పరశురాముడవు, ఐ,

ధరణిన్ = భూమిని, ఈవె = నీవే, ఒసంగితిసి = ఇచ్చితివి, కద=కదా ?

తా. ఇరువదియొక్క మారులు రాజులను వధించి వారి రక్తముతో పితృతర్పణముచేసి ఈభూమిని బ్రాహ్మణులకు యిచ్చిన పరశురాముడవు నీవేకదా ! రామా !

చ. దురమునఁదాటకందునిమి ధూర్జటివిల్ దునుమాడి సీతనుం
బరిణయమంది తండ్రి పనుపన్ ఘనకాననభూమి కేఁగి
దు, స్తరపటుచండకాండకులిశాహతిరావణకుంభకర్ణభూ
ధరములఁ గూల్చి తీవెకద దా.... 76

టీ. దురమునన్ = యుద్ధమునందు, తాటకన్=తాటక నురక్కసిని, తునిమి = చంపి, ధూర్జటివిల్=ఈశ్వరుని ధనస్సును, తునుమాడితివి=విఱిచితివి. సీతనున్=సీతను, పరిణయమయి=పెండ్లాడి, తండ్రిపనుపన్=తండ్రిపంపగా, ఘన.... కిన్=భయంకరమైన అడవులకు, ఏగి=వెళ్ళి, దుస్త....తిన్=దాటశక్యముగాని, వేగమును, బలమునుగల బాణముల వజ్రాయుధపు దెబ్బలచేత, రావ....లన్=రావణుడు కుంభకర్ణుడు అనుకొండలను ఈవె=నీవె, కూల్చితికద=కూలనేస్తితి కదా.

తా. యుద్ధమునందు తాటకను జంపి శివునిధనస్సును విరిచి, సీతను బెండ్లాడి, అడవులకువచ్చి, భయంకరమైన బాణ

ములచేత రావణకుంభకర్ణులను చంపినవాడవు నీవెకదా? దశరథ రామా.

చ. అనుపమయాదవాన్వయసుధాబ్ధిసుధానిధి కృష్ణమూర్తి నీ
కనుజుఁడు గా జనించి కుజనావళి నెల్ల నణంచి రోహిణీ
తనయుఁడనంగ బాహుబలదర్పమునన్ బలరామమూర్తివై
తనరిన వేల్పు వీవె కద దా.... 76

టీ. అను........నిధి=సాటిలేని, యాదవకులమను పాల సముద్రమునకు చంద్రుడగు కృష్ణమూర్తి, నీకు, అనుజుడు గాన్=తమ్ముడుగా, జనించి=పుట్టి కుజనావళిన్=పాపాత్ముల సముదాయమును, ఎల్లన్ = అంతయు, అణంచి=పోగొట్టి, రోహిణీతనయుఁడనంగన్ = రోహిణీదేవికొడుకనునట్లు, బల దర్పములన్=బలముయొక్క అధికతచేత, బలరామమూర్తి= బలరామావతారుడవు, ఐ, తనరిన వేల్పువు=పుట్టిన దేవుడవు. ఈవెకదా=నీవేకదా.

తా. శ్రీకృష్ణుడు నీకు తోబుట్టువుగా యాదవవంశమున రోహిణీపుత్రుడను పేరున బుట్టి బలరాముడను ఖ్యాతిగాంచి వాడవు నీవేకదా. రామా!

చ. సురలు నుతింపఁగాఁ త్రిపురసుందరులన్ వరియింప బుద్ధరూ
పరయఁగఁ దాల్చితీవు త్రిపురాసురకోటి దహించునప్పు డా

హారునకుఁ దోడుగా వరశరాసన బాణముఖోగ్రసాధనో
త్కర మొనరించి తీవె కద దా.... 77

టీ. సురలు=దేవతలు, నుతింపగాన్ = కొనియాడగా, త్రిపురసుందరులన్ = త్రిపురములయందలి స్త్రీలను వరియింపన్ =వరించుటకు, అరయగన్=ఆలోచింగా, బుద్ధరూపు బుద్ధుని రూపమును, ఈవు=నీవు, తాల్చితివి=ధరించితివి ; త్రిపురాసుర కోటిక్ =త్రిపురమునందలి రాక్షసులను దహించునపుడు, ఆహారునకుక్=ఆయీశ్వరునకు, తోడుగాక్, వరము=శ్రేష్టమైన విల్లుభాణములు మొదలగు భయంకరమైన యుద్ధసాధనములను ఒనరించితికద=సమకూర్చితివికదా.

తా. వేల్పులు కొనియాడ త్రిపురస్త్రీలను వరించుటకు బుద్ధుడవై త్రిపురములయందలి రాక్షసుల వధించునపుడు; విల్లును, భాణములు, మొదలగు యుద్ధసాధనములు నీవే గదా సమకూర్చితివి. రామా!

ఉ. సంకరదుర్గమై దురితసంకుల మైనజగంబుఁ జూచి స
ర్వాంకషలీల నుత్త మతురంగము నెక్కి కరాసిఁ బూని వీ
రాంకవిలాస మొప్పఁ గలికాకృతి సజ్జనకోటికిక్ నిరా
తంక మొనర్చి దీవె కద దా.... 78

టీ. సంకరదుర్గమై = వర్ణసంకరముచేత, కడుభయంకరమై, దురితసంకులమై=పాపముచేత నిండినది, ఐనజగంబుక్=

అయినలోకమును, చూచి సర్వంకషలీలన్=మిక్కిలి సంతోష ముతో, ఉత్తమ తురంగమున్=శ్రేష్ఠమైన గుఱ్ఱమును, ఎక్కి కరాసిన్ = చేతకత్తిని, పూని=ధరించి వీర = వీరులయొక్క, అంక=గురుతుయొక్క; విలాసమున్=సొగసు, ఒప్పన్=ఒప్పు నట్లు, కలికాకృతిన్ = కలికిరూపముతో, సజ్జనకోటికిన్=సుజన సముదాయమునకు, నిరాతంకము = అడ్డులేని తనముచు, ఒన ర్చెదు = చేసెదవు, ఈవకదా = నీవేకదా.

తా. వర్ణసంకరమై కడుభయంకరమైన లోకమును చూచి, ఉత్తమాశ్వమునెక్కి చేతకత్తిని ధరించి, భయంకరు డవై దుష్టులను వధించి సుజనులను రక్షించువాడవు నీవే కదా రామా ?

చ. మనమున నూహాపోహలు మఱ్వకమున్నె కఫాదిరోగముల్
దనువుననంటి మేనిబిగి దప్పకమున్నె నరుండు మోక్షసా
ధన మొనరింపఁగావలయుఁదత్త్వవిచారముమాలియుండుట
ల్తనువునకున్ విరోధమిది దా.... 79

టీ. మనమునన్=మనస్సునందు; ఊహాపోహలు=ఊహా పోహలు, మఱ్వకమున్నె=మరచిపోవకముందె, కఫాదిరోగ ముల్=కఫము మొదలగు రోగములు, తనువునన్=శరీరమున, అంటి=తగిలి, మేనిబిగి=శరీరబలము, తప్పకమున్నె = చెడక ముందె, నరుండు=మనుష్యుడు మోక్షసాధనము=మోక్షమున

కుపాయము, ఒనరింపగావలెన్ = చేయవలెను, తత్త్వవిచారమున్=నిజమును తెలిసికొనుటను, మానియుండుటల్=విడిచి ఇది=ఈలాగున నుండు, తనువునకున్=శరీరమునకు, విరోధము=శత్రువు.

తా. తెలివి తేటలు చెడకమున్నె, కఫము మొదలగు రోగములు రాకమున్నె మోక్షమును పొందుటకు ఉపాయమగు తత్త్వవిచారమును చేయవలెను, దానిని మానుట శరీరమునకు శత్రువుసుమీ! రామా!

చ ముదమున కాటపట్టు భవమోహమదద్విరదాంకుశంబు సం
పదలకొటారు కోరుకులపంట పరంబున కాది వైరుల
న్నదన జయించుత్రోవ విపదబ్ధికి నావగదా సదా భవ
త్పదమలనామసంస్మరణ దా.... 80

టీ. భవ....రణ=నీపవిత్రమగు నామధ్యానము, ముదమునకున్=సంతోషమునకు, ఆటపట్టు=స్థానము, భవ....శంబు=సంసారమందలి పేరమయను మదపుటేనుగకు అంకుశము, సంపదలకొటారు=సిరులకుఉనికి, కోరుకులపంట, మనోరథఫలము, పరంబునకున్=పరాక్షమునకు, ఆది=మూలము, వైరులన్ = శత్రులను, అదనన్=సమయమునందు, జయించుత్రోవ=జయించుదారి, సదా=ఎల్లప్పుడు విపదబ్ధికి=పాపమను సముద్రమునకు, నావకదా=ఓడవుకదా రామా!

తా. రామా! నీపేరు, సంతోషమునకు ఉనికి, సంసారమునందలి కష్టమను మదపుటేనుగునకు అంకుశమసిరులకు యిల్లు, పగతుర జయించుత్రోవ కష్టమను సముద్రమునకు ఓడవంటివి.

చ. దురితలతానిసారిభవదుఃఖకదంబము రామనామభీ
కరతరహేతిచేఁ దెగి వకావకలై చనకుండ నేర్చునే
తరికొని మండుచుండుశిఖి దార్కొనినన్ శలభాదికీటకో
త్కరము విలీనమై చనదె దా.... 81

టీ. దరిత....బము=పాపములనెడి తీగెలనుసరించి వచ్చు సంసారదుఃఖముల సముదాయము; రామ....అబెన్=రామనామము అను భయంకరమైన కత్తిచేత తెగి, వకావకలై=ముక్కముక్కలై, చనకుండ నేర్చునే=పోవకుండ నుండగలదా, తరికొని=రగులుకొని, మండుచుండు, శిఖిన్=అగ్నిని, దార్కొనిన్=దగ్గరకుపోయిన, శల....రము=మిడుతలు మొదలగు పురుగులగుంపు, విలీనమై=అందుకలసి, చనదె=చచ్చిపోవా?

తా. రామా! పాపముతోవచ్చు జన్మదుఃఖము, నీనామస్మరణమాత్రమున అగ్నికడ జేరిన, మిడుతులవలె నాశనము కాకమానునా?

చ. హరిపదభక్తి నింద్రియజయాన్వితుఁడుత్తముఁ డింద్రియంబుల
న్నరుగక నిల్పనూదినను మధ్యముఁ డింద్రియపారవశ్యుఁడై
పరఁగినచో నికృష్టుఁడని పల్కఁగ దుర్మతినైన నన్ను నా
దరమున నెట్లు కాచెదవొ దా.... 82

టీ. హరిపదభక్తిన్ = విష్ణుపదములు సేవించుటచేత, ఇంద్రియజయాన్వితుడు = ఇంద్రియములను జెయించినవాడు, ఉత్తముఁడు=శ్రేష్ఠుడు, ఇంద్రియములన్ = ఇంద్రియములను, మరుగక=లోపడక నిల్పన్=నిలుపుటకు, ఊనినను=యత్నించినను, మధ్యముడు=నడిపివాడు, ఇంద్రియపారవశ్యుడు=ఇంద్రియములకు అధీనమైనవాడు; ఐ పరగినచోన్=ఉన్నయడల, నికృష్టుడు=అధముడు, అని, పల్కగన్=చెప్పగా, దుర్మతిన్=, చెడుమనస్సుకల నన్ను, ఆదరమునన్=ప్రేమతో ఎట్లు=ఏలాగున, కాచెదవో=రక్షించెదవో.

తా. రామా ! విష్ణుని పాదసేవవలన ఇంద్రియములను జయించినవాడు ఉత్తముడు, జయించుటకు ప్రయత్నించువాడు మధ్యముడు, లోనైనవాడు అధముఁడు, అధముడనగు నన్ను ప్రేమను కాపాడుము.

చ. వనకరి చిక్కె మైనసకు వాచవికిం జెడిపోయె మీను తా
విని కిక్కిఁ జిక్కెఁ జిల్వ కనువేఁదుఱుఁ జెందను లేళ్లు తావిలో
మనికి నశించెఁ దేఁటి తరమా యిరువూఁటిని గెల్వనైదు
సా, ధనములు నీవె కావఁ దగు దా.... 83

టీ. వనకరి=అడవియేనుగు, మైనసకు = ఆడయేనుగకు (కామముచేత) చిక్కెన్=పట్టుపడెను; మీను=చేప, వాచవికిన్=నోటిరుచికి, చెడిపోయెన్=చెడిపోయెను, చిల్వ=పాము,

తాన్ = తాను, వినికికి = మంచిపాటను వినుటకు, చిక్కెన్ = చిక్కెను, లేళ్ళు, కనువెదురు = చూపులవెల్తిని, చెందెన్ = పొందెను. తేటి = తుమ్మెద, తావిలున్ = మంచివాసనలో, మనికిన్ = వసించుటచేత, నసించెన్ = చెడెను; ఇరుమూటి = ఆరు; ఇంద్రియములను, గెల్వన్ = జెయించుటకు, రమా = శక్యమా, ఐదుసాధనముల్ = అయిదుసాధనముల చేతను, నీవ, కావవగున్ = రక్షింపవలెను.

తా. రామా! ఏనుగు స్త్రీమోహమున చెడెను. చేప నోటిరుచివలన చెడెను. పాము పాటలవిను కోరికచే చెడెను. లేళ్ళు కన్నుల అందమునకు చిక్కి చెడెను, తుమ్మెద సువాసన కోరి చెడెను. ఈరీతిగా కామాదులకు చిక్కినవారు చెడుచున్నారు. అయిదు సాధనములచేతను నీవె రక్షింపవలెను.

చ. కరములుమీకు మ్రొక్కులిడఁగన్నులుమిమ్మునెచూడజిహ్వ
మీ స్మరణఁదనర్ప వీనులు భవత్కథలన్ వినుచుండి నాస
మీ, యఱుతను బెట్టుపూసరుల కాసకొన బరమార్థసాధ
నోత్కర మది చేయవే కృపను దా....

టీ. కరములు = చేతులు, మీకు మ్రొక్కులిడన్ = నమస్కారము పెట్టుటకొఱకు, కన్నులుమిమ్ములనే, చూడన్ = కన్నులు మిమ్ములను చూచుటకును, జిహ్వ = నాలుక, మీ స్మరణ = మిమ్ములను ధ్యానించుటకు, తనర్పన్ = చేయుటకు,

వీనులు=చెవులు, భవత్కథలన్=మీకథలను, వినుచుండి=విను చుండుటకును, నాస=ముక్కు, మీయఱుతన్=మీ మెడ యందుపెట్టు, పూదండలకు, అనగొనన్=కోరుటకును, అది=ఇటువంటి, పర....రము=మోక్షమును సాధించు సాధన సము దాయములను, కృపన్=దయచేత, చేయవే=ఈయుమా.

తా. రామా! నాచేతులు మిమ్ము పూజించుటకును, కన్నులు మిమ్ము చూచుటకును, నాలుక మీ నామస్మరణముక సేయుటకును, ముక్కు మీమెడనున్న పుష్పమాలను వాసన చూచుటకును ఈలాటి మోక్షమును సాధించు కార్యములనే నాచేత చేయించుము.

చ. చిరతరభక్తి నొక్కతులసిదళ మర్పణసేయువాఁడు ఖే
చరగరుడోరగప్రముఖసంఘములో వెలుఁగున్ సదా భవ
త్స్ఫురదరవిందపాదములఁ బూజ లొనర్చినవారికెల్లఁ ద
త్పర మఱచేతిధాత్రిగదా.... 85

టీ. చిరతరభక్తిన్=శాశ్వతమైన భక్తితోడ, ఒక్క తులసీదళము, అర్పణసేయువాడు, ఖేచ....లోన్=ఖేచరులు, గరుడులు, ఉరగులు మొదలగువారి సముదాయమునందు, వెలుగున్=ప్రకాశించును. సదా=ఎల్లప్పుడును, భవ....లన్=మీప్రకాశించు పాదపద్మములపూజలు, ఒనర్చినవారికిన్=చేసినవారికి, ఎల్లన్=అందరికి తత్పరము=ఆమోక్షము, అరచేతిధాత్రి=అరచేతనున్నదిగదా.

తా. రామా! నీకు భక్తితో ఒక తులసిదళమును ఇచ్చినయెడ లఖేచరులు మొదలగువారియందు కీర్తికలవాడగును, నిన్ను ఎల్లప్పుడును పూజించువారికి మోక్షము అరచేతనుండును.

ఉ. భానుఁడు తూర్పునందుఁ గనుపట్టినఁ బావకచంద్ర తేజముల్
హీనతఁ జెందినట్లు జగదేకవిరాజిత మైననీపద
ధ్యానము సేయుచున్నఁ బరదైవమరీచు లడంగకుండునే
దానవగర్వనిర్దళన దా.... 86

టీ. దానవగర్వనిర్దళన=రాక్షసులను మదము అణచువాడా, భానుడు=సూర్యుడు, తూర్పునందు = తూర్పుదిక్కునందు, కనుపట్టినన్=అగపడగానె, పావక=అగ్నియొక్కయు, చంద్ర=చంద్రునియొక్కయు తేజముల్=కాంతులు, హీనతన్=లోపమును, చెందినట్లు=పొందినటుల జగ....తము=లోకములకు ముఖ్యమై ప్రకాసించునది. ఐననీపదధ్యానము, ఐన, నీపదధ్యానము=నీపాదములయందలి చింతనము సేయుచున్నన్=చేయుచుండగా, పరదైవమరీచులు=ఇతర దేవతల కాంతులు, అడంగకుండునే=చెడిపోక నిలుచునా.

తా. సూర్యుడుదయింపగనే అగ్ని మొదలగు ఇతర వెలుంగులు కాంతిచెడిన విధమున, నీపాదములను కొలుచుచుండగా ఇతర దైవముల ప్రభవములు నసింపవా.

ఉ. నీమహనీయతత్త్వరసనిర్ణయబోధకథామృతాబ్ధిలోఁ
దామును గ్రుంకులాడక వృథా తనుకష్టముఁజెంది మానవుం
డీమహిలోకతీర్థముల నెల్ల మునింగిన దుర్వికారహృ
త్తామసపంకముల్ విడునె దా.... 87

టీ. నీమ....బ్ధిలో = నీఅధికమైన తత్త్వరసమువలన ఏర్పాటుఅయిన జ్ఞానముతోడ కూడిన, కథలను అమృతసముద్రమునందు, తాన్=తాను, మునిఁ=మునుఁ, క్రుంకులాడక=మునుగక వృథా=వ్యర్థముగా తనుకష్టమున్ = శరీరకష్టమును చెంది=పొంది, మానవుండు=మనుష్యుడు, ఈమహిలోకతీర్థములన్=ఈభూమియందుగల సకలదీర్థములను, మునింగినన్=మునగగనే, దుర్వి....లన్ = చెడువికారములుకల మనస్సునందలి అజ్ఞానమను; బురదలు; విడునే=పోవునా! (పోవవు)

తా. రామా! శ్రేష్టమగు తత్వసారమునందుగల జ్ఞానమను అమృత సముద్రమున మునుగక ఈలోకమునగల నదులలో మునిగిన యడల అజ్ఞానము పోందదు.

ఉ. కాంచలవస్తుసింకలితకల్మష మగ్నిపుటంబు వెట్టి వా
రించినరీతి నాత్మనిగిడించినదుష్కరదుర్మలత్రయం
బంచితభక్తియోగతహనార్చిఁదగుల్పక పాయునే కన
త్కాంచనకుండలాభరణ దా.... 88

టీ. కన........రణ=ప్రకాశించుచున్న బంగారుకుండలములు ధరించినవాడవగు, ఓరామా! కాంచ....మము=బంగారువస్తువునందు తగినమురికికి అగ్నిపుటంబుపెట్టి=అగ్నిలో వేసి, వారించినరీతి = పోగొట్టినటుల, ఆత్మన్=మనస్సునందు, నిగుడించిన=చేర్చిన, దుష్కర=విడువశక్యముకాని, దుర్మలత్రయంబు=మనస్సువాక్కు, కాయము, అను మూడు చెడుపదార్థములను; అంచి........నార్చిన్ = కొనియాడదగిన భక్తియోగమను అగ్నియందుంచక, పాయునే = విడుచునా, (విడువదు)

తా. రామా! బంగారువస్తువునకు మురికిపట్టునపుడు అగ్నిలో వేసి ఆమురికి పోగొట్టినటుల నీమనస్సునందు చేరిన మనోవాక్కాయములను, భక్తియోగమను అగ్నిలోనుంచిన గాలిపోదు.

ఉ. నీసతి పెక్కుకల్మిలిడ నేర్పరి లోక మకల్మషంబుగా
నీసుత సేయ పావనము నిర్మితకార్యధురీణదక్షుఁడై
నీసుతుఁ డిచ్చునాయువులు నిన్ను భజించినఁ గల్గకుండనే
దాసుల కీప్సితార్థములు దా.... 89

టీ. నీసతి=నీభార్య, పెక్కు కల్మిలు=అనేక సంపదలు ఇడన్ = ఇచ్చుటకు నేర్పరి=నేర్పుకలది, నీసుత_నీకూతురు (గంగ) లోకములన్ = జగములను, అకల్మషంబుగాన్ = పాప

ము లేనటుల పావనము=పవిత్రము, సేయున్=చేయును, నీసుతుడు=నీకొడుకు, (బ్రహ్మ) నిర్మి....తుఁడై=ఏర్పరచిన పనులు చేయుటయందు నేర్పరియై, ఆయువులు, ఇచ్చున్, నిన్ను, భజించిన=సేవించిన, దాసులకు=సేవకులకు, ఈప్సితార్థములు=కోరిన కోరికలు, కల్గకుండునే=కలుగకపోవునా.

తా. నీభార్య (లక్ష్మి) సంపదలిచ్చును. కూతురు (గంగ పాపముల బాపును, నీకుమారుడు (బ్రహ్మ) ఆయువునిచ్చును, నీవు కోరినకోరికలిత్తువు నిన్ను సేవించినవారి భాగ్యమునకు మేరయున్నదా ?

ఉ. వారిజపత్రమం దిడినవారివిధంబున వర్తనీయమం
దారయ రొంపిలోనఁ దను వంటనికుమ్మరపుర్వురీతి సం
సారమునన్ మెలంగుచు విచారగుఁడై పర మొందుఁగాదె స
త్కార మెఱింగి మానవుఁడు దా.... 90

టీ. వారిజపత్రమందు= తామరాకునందు, ఇడిన=ఉంచిన దారివిధంబునన్=నీటివలెనే. వర్తనీయమందు = త్రోవయందు అరయన్=ఆలోచింపగా, రొంపిలోన్=బురదయందు తనువు = శరీరము, అంటని = అంటుకొనని, కుమ్మరిపురుగులాగున, సంసారమునన్= సంసారమునందు, మెలంగుచున్= తిరుగుచు మానవుఁడు=మనుష్యుడు, విచారగుడై=పరమాత్మను

ఆలోచించువాడై సత్కారము=భగవంతుని సేవ, ఎఱింగి= తెలిసి, వరము=మోక్షము ఓందుట కాదె = పొందునుకదా.

తా. రామా! మనుష్యుడు తామరాకుమీఁద నీటి వలెసంసారమందున్ననుకున్నరపురుగులాగున అంటక=పరమాత్మునివిచారించుచు మోక్షమునువిచారించుచు సాధించవలెను.

ఉ. ఎక్కడితల్లిదండ్రి సుతు లెక్కడివారు కళత్రబాంధవం
బెక్కడ జీవుఁ డెట్టితను వెత్తినఁ బుట్టుచుఁ బోవుచున్నాఁడఁ
డొక్కఁడె పాపపుణ్యఫల మొందిననొక్కఁడెకానరాఁడు వే
ఱొక్కఁడు వెంటనంటిభవ మొల్లనయాకృపఁజూడవయ్య నీ
తక్కరిమాయలం దిడక దా.... 91

టీ. ఎక్కడితల్లి దండ్రి=తల్లి దండ్రు లెక్కడవారు, సుతులు=బిడ్డలు, ఎక్కడి వారు, కళత్ర బాంధవంబు = భార్య చుట్టరికము, ఎక్కడ, జీవుడు=దేహి, ఎట్టితనువు=ఎట్టిశరీరము, ఎత్తినను=ధరించినను, ఒక్కడె=ఒంటిగానే, వెంట నంటి= వెనుదగిలి, వేరొక్కడు=మరియొకడు, కానరాదు=అగపడదు, భవము= పుట్టుక, ఒల్లనయ్యా = ఇష్టపడనయ్యా! నీతక్కరి మాయలందున్ = నీకపటమోసములందు, ఇడక = ఉంచక, కృపన్=పేర్మితో, చూడవయ్యా.

తా. ఎక్కడితల్లి, ఎక్కడితండ్రి, ఎక్కడి బిడ్డలు, ఎక్కడిపెండ్లాము, ఎక్కడిచుట్టములు, జీవుడు అనేకజన్మముల

నేకశరీరము దాల్చుచుండును. పోవునపు డొంటిగా త్రోడులేక పోవుచుండును. పాపపుణ్యఫలితములుమాత్రమే ఆతనివెంట వచ్చును. నన్నుమాత్రము నీమాయలో ద్రోయకకాపాడుము.

చ. దొరసినకాయముల్ ముదిమిత్రోఁచినఁజూచిప్రభుత్వముల్సి
రుల్, మెఱుపులుగాఁగఁజూచి మఱిమేదినిలో,దమత్రోడి వా
రుముం,దఱుగుటఁజూచిచూచి తెగునాయు వెఱుంగక మోహ
పాశము, ల్దరుగనివారి కేమిగతి దా 92

టీ. దొరసినకాయముల్ = వచ్చినశరీరములు, ముదిమిత్రోచినన్ = ముసలితనముకలుగగనే, చూచి, ప్రభుత్వముల్ =అధికారములు సిరుల్=సంపదలు, మెరుపులు = మెరుపులవలె వెంటనే చెడుపోవునవి, కాగన్=కావున, చూచి, మఱి=మరియు, మేదినిలోన్= భూమియందు తమత్రోడివారు= తమలోనుండెడివారు, ముందు తమకంటె ముందుగనే, అరుగుట=పోవుట (చచ్చుట) చూచి, తెగునాయువు = తగ్గిపోవు ఆయువును, ఎరుంగక=తెలియులేక, మోహపాశముల్=మోహములనెడి త్రాళ్లుచే, తరుగనివారికి=తగ్గనివారికి, ఏమి, గతి= త్రోవ.

తా. రామా! శరీరమునకు ముసలితనము వచ్చుటయును, సంపదలు నిలకడకానివని తెలిసినను, తమలో బుట్టి పెరిగి తిరుగుచుండువారు తమకంటెముందే చచ్చిపోవుటయును

తన ఆయుష్యు, దినదినమును తగ్గుచుండుటయును కనులార చూచి యింకను భార్యపుత్రులయందును, ధనమునందును మోహము విడువలేనివారి కేమిదిక్కు.

చ. సిరిగలనాఁడు మైమఱచి చిక్కిననాఁడు తలంచిపుణ్యముల్
పొరిఁబొరిఁ జేయనైతి నని పొక్కినఁ గల్గునె గాలిచిచ్చుపైఁ
గెరలిన వేళఁ దప్పిగొని కీడ్పడు వేళ జలంబుఁ గోరి త
త్తరమునఁ ద్రవ్వినం గలదె దా.... 93

టీ. సిరిగలనాఁడు=సంపదలు గలిగినప్పుడు, మైమరచి=శరీరము తెలియక. చిక్కినవాఁడు=లోబడినప్పుడు,తలంచి=తలచుకొని, చేయనైతిన్=చేయలేకపోతిని. కదా, అని, పొక్కినన్-దుఃఖించినయడల, కల్గునే=ఫలితముకలదా! గాలి, చిచ్చుపైన్=అగ్నిపైని కెరలినవేళ = చలరేగినప్పుడు, దప్పిగొని, దాహమును పొంది, కీడ్పడువేళన్ = దప్పిచే బాధింపబడునపుడు, జలంబున్=నీటిని, కోరి, తత్తరములన్ = తొందరచే త్రవ్వినన్=నూయిత్రవ్వగా; కలదె=లాభము ఉన్నదా=లేదు.

తా. రామా! సంపదగలిగినప్పుడు శరీరము నెరుగక, నిన్ను తలంచుటమాని, దేహబలమును, ధనబలమును పోయిన తరువాత విచారించిన నేమిలాభము. ఇల్లు కాలుచుండగా నూయిత్రవ్వ ఆర్పెదనని నటుల సమయముపోయిన తరువాత లాభము లేదు.

ఉ. జీవన మింకఁ బంకమునఁజిక్కినమీను చలింప కెంతయుం
దావున నిల్చి జీవనమె తద్దయుఁ గోరువిధంబు చొప్పడన్
దావలమైనఁ గాని గుఱి దప్పనివాఁడు తరించువాఁడ
తావకభక్తియోగమున దా.... 94

టీ. జీవనము = చెరువునందలినీరు, ఇంకన్ = వట్టిపోగా, పంకంబునన్ = బురదయందు, చిక్కిన మీను = తగులుకొనినచేప, ఎంతయున్ = ఏమాత్రమును, చలింపక = భీతిని పొందక, తావున = ఉన్నచోటనే, నిల్చి = ఉండి, తద్దయున్ = మిక్కిలి, జీవనమె = నీటినే, కోరు విధంబు = కోరెడి రీతి, చొప్పడన్ = కలుగునట్లు, తావలమైన దానిన్ = ఉనికిఅయిన దానిని, గుఱి, తప్పనివాడు, తావకభక్తియోగముల్ = నీయొక్క భక్తియోగముచేత తరించువాడయా = సంసారమును దాటువాడవయ్యా.

తా. చెరువునందలి నీరెండిపోయినను అందలి బురదలో చిక్కి చేప కదలక నీటినే కోరునటుల నీయందలిభక్తిని విడువక నిన్ను సేవించువాడు మోక్షమును పొందును.

చ. సరసునిమానసంబు సురసజ్జఁ డెఱుంగునుముష్కరాధముం
డెఱిఁగి గ్రహించువాఁడెకొల నేకనివాసముగాఁగ దర్దురం
బరయఁగ నేర్చునెట్లు వికచాబ్జమరందరసైకసౌరభో
త్కరము మిళింద మొందుక్రియ దా.... 95

టీ. సరసునిమానసంబు=రసికునిమనస్సు; సరసజ్ఞుడు=చక్కగా రసమును తెలిసినవాడు; ఎరుంగును=తెలియును. మన్మ...రాధముడు = మోటుమనుష్యుడు, ఎరిగి = తెలిసి గ్రహించువాడా=తెలియగలవాడా! దర్దురంబు=కప్ప, కొలను=చెరువు, వకనివాసముగాగన్=ముఖ్యమైన ఉనికిగా, ఉండి, వికా....రము=వికసించిన తామరపూవుయొక్క తేనెయొక్క సువాసనలను, మిళిందము=తుమ్మెద, ఒందుక్రియన్=పొందు నటుల, ఎట్లు=ఏలాగున, ఆరయుగనేర్చున్=ఆలోచించనేరును (నేరదు)

ఉ. నోఁచితల్లిదండ్రికిఁ దనూభవుఁడొక్కఁడెచాలుమేటి చే
చాఁచనివాఁడు వేఱొకఁడు చాఁచిన లేదన కిచ్చువాఁడునో
రాఁచి నిజంబ కానిపలుకాడనివాఁడు రణంబులోన మేన్
దాఁచనివాఁడు భద్రగిరి దా.... 96

టీ. నోచినతల్లిదండ్రికిన్=పుణ్యముచేసిన తల్లిదండ్రులకు, చే=చేయి, చాఁచనివాఁడు=చేయిచాచి ఒకరిని యాచింపనివాడును, వేరొకడు=మరియొకడు, చాచినన్=చేయిచాచి ప్రార్థించిన, లేదు, అనక, ఇచ్చువాడు, నోరు, ఆచి=ఆపుకొని నిజంబ=నిజమె, కానిపలుకు = కీడుమాటను, ఆడనివాడు=పలుకనివాడు, రణంబులోన్=యుద్ధమునందు, మేన్=శరీరమును, దాచినవాఁడు=దాచుకొనువాడు, ఐన, మేటి=గొప్పవాడగు, తనూభవుడు=కొడుకు, ఒక్కడే, చాలున్=చాలును.

తా. రామా! తల్లిదండ్రులు, చేసిన పుణ్యఫలము వలన, ఎంతకష్టకాలముననైనను, యితరులనుచే చాచి వేడని వాడును; ఇతరలు వేడిన తనశక్తికొలఁదిని యిచ్చువాడును, నిజమును చెప్పువాడును, యుద్ధమునందు శరీరమును దాచని వాడును అగు కుమారుడు కలుగును.

ఉ. శ్రీయుత జానకీరమణ చిన్మయరూప రమేశ రామ నా
రాయణ పాహిపాహి యని ప్రస్తుతిఁ జేసితి నామనంబునం
బాయక కిల్బిషవ్రజవిపాటన మందఁగఁజేసి సత్కళా
దాయిఫలంబు నాకియవె దా.... 97

టీ. యుత్ర=సంపదగలవాఁడా! జానకీరమణ=సీతాపతీ చిన్మయరూపా = జ్ఞానరూపుడా! రమేశు=లక్ష్మీభర్తా, రామ, నారాయణ, పాహి, పాహి=కాపాడుము,=రక్షింపుము, అని, ప్రస్తుతిఁ=స్తోత్రమును, చేసితిన్=చేసితిని, నామనంబునఁ= నామనస్సునందు, పాయక=వదలక, కిల్బిషవ్రజవిపాటనము= పాపసముదాయమును పోఁగొట్టు నాశనము, అందఁగ=పొందు నట్లు, చేసి, సత్కళాదాయిఫలంబు=శ్రేష్ఠమైన కాంతినిచ్చు ఫలమును నాకు ఈయవే.

తా. రామా! జానకీపతీ, ఆనందరూపా! నారాయణ కాపాడుము అని ప్రార్థించు నామనస్సునందు నివసించి నా పాపములను బాపుము.

ఉ. ఎంతటిపుణ్యమో శబరియెంగిలిఁ గొంటివి వింత గాదె నీ
మంతన మెట్టిదో యుదుతమైని కరాగ్రనఖాంకురంబులన్
సంతసమందఁ జేసితివి సత్కులజన్మము లేమి లెక్క వే
దాంతముగాదె నీమహిమ దా.... 98

టీ. ఎంతటిపుణ్యమో=అదియంతపుణ్యము. చేసెనో, శబరి, దానియెంగిలి, గొంటివి=పుచ్చుకొంటివి, వింతకాదె= ఆశ్చర్యముకాదా ? నీ, మంతనము, నీమనస్సు, ఎట్టిదో=ఎటువంటిదో, ఉదుతఁ మైని=శరీరమునందు కరా....లన్=చేతిగోళ్లకొనలచేత, సంతసము = సంతోషము, అందన్=పొందినట్లు, చేసితివి, సత్కు....ములు=మంచికులమునందు పుట్టుటలు, ఏమిలెక్క=ఏమిలెక్క, నీమహిమ, వేదాంతముకదా=వేదములైనను కొనియాడలేనిదిగదా.

ఉ. బొంకనివాఁడె యోగ్యుఁడరిబృందము లెత్తినచోటఁ జివ్వకున్
జంకనివాఁడె జోదు రభసంబున నర్థికరంబు సాఁచినం
గొంకనివాఁడె దాత మిముఁ గొల్చి భజించినవాఁడెపో నిరా
తంకమనస్కుఁ డెన్నగను దా.... 99

టీ. బొంకనివాడుయోగ్యుఁడు = అసత్యము పలుకనివాడు సాధువు, అరిబృందము=శత్రువుల సముదాయము ; ఎత్తినచోటన్ = వచ్చినస్థలమందు చివ్వకున్=యుద్ధమునకు, జంకనివాడే=భీతిపొందనివాడె, జోదు=బంటు, రభసంబునన్=

ఆతరతత్తోడ, అర్థి=యాచకుడు. కరంబు=చేతిని సాచిన=చొచ్చినయెడల, శంకనివాడె = సంశయింపనివాడె, దాత, విన్నఁగను=ఆలోచింపగా, మిమున్=మిమ్ములను, కొల్చి = సేవించి; భజించినవాడెపో=పూజించినవాడే సుమీ, నిరాంతకమనస్కుఁడు=సంశయములేని మనస్సుకలవాడు.

తా. రామా! అబద్ధమాడని వాడే యోగ్యుడు; యుద్ధమున వెనుదీయనివాడు వీరుడు, యాచించన వానికి లేదనక ఇచ్చినవాడు దాత, నిన్ను సేవించినవాడు నిర్మలమైన మనస్సు కలవాడు.

చ. భ్రమరము కీటకంబుఁగొని పాల్పడి ఝూంకరణోపకారియై
భ్రమరముగా నొనర్చునని పల్కుటఁజేసి భవాదిదుఃఖసం
తమస మెడల్చి భక్తిసహితంబుగ జీవుని విశ్వరూపత,
త్త్వమున ధరించు టేమరుదు దా....

టీ. భ్రమరము = తుమ్మెద; కీటకంబున్ = పురుగును కొని = తెచ్చి, పాల్పడి=శ్రమపడి, ఝూంకరణోపకారియై=ఝుంకారము నిచ్చి భ్రమరముగాన్ = తుమ్మెదగా, ఒనర్చునని = చేయునని, పలుకుటచేసి = పలికినందున. జీవునిన్=దేహిని. భవా....సము= పుట్టుక మొదలయిన చీకటినుండి, ఎడల్చి = విడిపించి, భక్తిసహితంబుగన్=భక్తితోగూడ, విశ్వరూపతత్త్వమునన్ =విశ్వరూపతత్త్వమునందు; దరించుట=తాల్చుట, ఏమి, అరుదు=ఏమివింతలేదు.

తా. తుమ్మెదపురుగునుబట్టి ఝుంకారముచేత తుమ్మెదగాదానిని చేయుచుండగా నీవు నీచిదూపమునందు, మమ్ములను, సంసారదుఃఖముల పోగొట్టుట యొక వింతకాదు.

చ. తరువులుపూచి కాయలగుఁదత్కుసుమంబులుపూజగా భవ
చ్చరణము సోఁకి దాసులకు సారములౌ ధనధాన్యరాసులై
కరిభటఘోటకాంబరనికాయములై విరజానదీసము
త్తరణ మొనర్చుఁ జిత్ర మిది దా.... 101

టీ. తరువులు=చెట్లు, పూచి, పుష్పించి, కాయలు, అగున్=అగును, తత్కుసుమంబులు=ఆపూవులు, పూజగా, భవచ్చరణము=నీపాదము, సోఁకి=తగిలి, సారములు = మంచివి, ధాన్యరాసులై=ధాన్యపుకుప్పలై కరి....యములై=ఏనుగులు గుఱ్ఱములు, బంట్లు, వస్తువులసముదాయములై, విరజానదీసము త్తరణము=మోక్షమునకు అడ్డువచ్చెడు, విరజానదిని దాటించుటకు, ఒనర్చు=చేయును, ఇది చిత్రము=ఆశ్చర్యము.

తా. చెట్టుపూచిన పూవులను దెచ్చి నీకు పూజచేసిన అవి ధాన్యరాసులై విరజానదిని దాటించు తెప్పకూడ అగును.

ఉ. పట్టితి భట్టరార్యగురుపాదము లిమ్మెయి నూర్ధ్వపుండ్రముం
బెట్టితి మంత్రరాజ మొడిఁ బెట్టితి నయ్యమకింకరాళికిం
గట్టితి బొమ్మ మీచరణకంజములందుఁ దలంపు వెట్టి పోఁ
దట్టితిఁ బాపపుంజముల దా.... 102

టీ. భట్టరార్యగురుపాదములు = భట్టాచార్యగురువు గారిపాదములు పట్టితిఁ=సేవించితిని, ఇమ్మేనియన్=ఈశరీరము నందు, ఊర్ధ్వపుండ్రములు, పెట్టితిఁ=పెట్టితిని, మంత్రరాజము=అష్టాక్షరీమంత్రమును (మంత్రములో అధికమైనది) వడి బెట్టితిఁ=గ్రహించితిని, అయ్యమకింకరాళికిన్=ఆయమదూతలసముదాయమునకు, బొమ్మకట్టితిఁ = అవమానముచేసితిని, మీచరణకంజములందున్=మీపాదపద్మములయందు, తలంపు పెట్టి=మనస్సునుంచి, పాప పుంజములను పో దట్టితిన్= (పోగొట్టితిని) ; ఎగురదన్నితిని.

తా. రామా! గురువుగారిని భట్టాచార్యులుగారిని చేసికొంటిని, శరీరమునందు, ఊర్ధ్వపుండ్రములను ధరించితిని, అష్టాక్షరీమంత్రమను గైకొంటిని. యమదూతలు నాదరి జేరజాలరు మీపాదములమీద నాదృష్టిని విడి నాపాపములను పాపికొంటిని.

ఉ. అల్లన లింగమంత్రిసుతుఁ డత్రిజగోత్రజుఁ డాదిశాఖ కం
చెర్లకులోద్భవుం డనఁ బ్రసిద్ధుఁడ నై భవదంకితంబుగా
నెల్లకవుల్ నుతింప రచియించితి గోపకవీంద్రుఁడన్ జగ
ద్వల్లభ నీకు దాసుఁడను దా.... 103

టీ. జగద్వల్లభ=లోకభర్తా, లింగమంత్రి, సుతుడు= కొడుకు, అత్రిజగోత్రజుడు = ఆత్రేయసగోత్రమునందు పుట్టినవ

వాడు, ఆది శాఖ=ప్రథమశాఖ కలవాడును, కంచెర్లకుల వుండు=కంచెర్లకులమున పుట్టినవాడు, అనఁగ=అనునట్లు, ద్ధుడనై కీర్తిపొందినవాడనై, ఎల్లకవులు, నుతింపఁగ = పొగ నట్లు భవదంకకితంబుగా=నీకంకితముగా ఈశతకము, అల్లని చక్కగా, రచియించితిన్=వ్రాసినాను, గోపకవీంద్రుడన్ గోపకవి అనువాడను, నీకు దాసుడను, సేవకుడను.

తా. ఆత్రేయసగోత్రుడను, ప్రథమశాఖయందు కం ర్ల మంగయామాత్యునకు పుత్రుడనై, నీకుసేవకుడనై, గో కవియను నేను, కవులందరును కొనియాడునట్లు నీ కంకిత గా యీశతము రచించితిని.

మంగళం.

దా శ ర ధీ శ త క ము.

సం పూ ర్ణ ము.

శ్రీ సుజనరంజనీ ముద్రాక్షరశాల, రాజమండ్రి. 1924.